# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 9

మంగళవారం, జూన్ 13, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ప్రభుత్వ పాఠశాలకు తాళం...



హైదరాబాద్, జూన్ 12, (వాయిస్ టుడే ): తెలంగాణలో అన్ని పాఠశాలలు వేసవి సెలవులు అనంతరము తిరిగి ప్రారంభం అయ్యాయి. విద్యార్థులు అంతా బడిబాట పట్టారు. కానీ అందుకు భిన్నంగా కంటోన్మెంట్ తాడుబంద్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తాళం వేశారు. దీంతో విధులకు విచ్చేసిన ఉపాధ్యాయులు లోపలికి వెళ్లలేక గేటు ముందే పడిగాపులు కాశారు. చాలా సేపు చూసి చూసిన ఉపాధ్యాయులు.. ఈ విషయాన్ని విద్యాశాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హుటాహుటిన రంగంలోకి దిగిన మండల విద్యాధికారి విజయ్ కుమార్.. బడిని పరిశీలించారు. పాఠశాలకు తాళం ఎవరు వేశారని ఆరా తీశారు.

- మిగతా 2వ పేజీలో

**‘గత నాలుగేళ్లలో వైసీపీ పాలనలో అవినీతికి అంతం లేకుండా పోయింది. అన్ని రకాల మాఫియాలతో అవినీతి రాజ్యమేలుతోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను సైతం సొంత పథకాలుగా చెప్పుకుంటూ జగన్ మోసం చేస్తున్నారు’ అంటూ బీజేపీ నెంబర్-2 అమిత్ షా.. విశాఖపట్నంలో జరిగిన సభలో వైసీపీ ప్రభుత్వంపై జగన్ పాలపై విమర్శలు చేయడం అందరిలో చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా.. అంతకుముందు రోజు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సైతం.. అవినీతి, శాంతిభద్రత సమస్యలు, పాలక పార్టీ అరాచకాలు విపరీతంగా పెరిగిపోయాయని విమర్శించిన విషయం తెలిసిందే.**




**జనామోదం పొందేందుకే!**

**ఇప్పటికే బీజేపీ అధిష్టానంతో వైసీపీ అధినేత అంటకాగుతున్నారనే అభిప్రాయం ప్రజల్లో నాటుకుపోయింది. దీంతో.. ఆ అభిప్రాయాన్ని తుడిచేసే ఉద్దేశంగా తూతూమంత్రంగా ఆరోపణలు సంధిస్తున్నారని.. లేదంటే ఇప్పటికే బీజేపీ అంటే ఏ మాత్రం మొగ్గు చూపని ప్రజలు ఆ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తారనే సందేహం సైతం బీజేపీ నేతల్లో నెలకొంది. దీంతో.. వైసీపీకి తాము అండగా లేమని చెప్పాలనే యత్నం కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.**

# ఏపీ పాలిటిక్స్....
# బీజేపీ విమర్శలు.. నిజమేనా!

**అయితే.. ఏపీ బీజేపీ నేతలు.. ప్రభుత్వంపై చేస్తున్న విమర్శల్లో చిత్తశుద్ధి ఎంత? అవి నిజంగానే పార్టీ మనోగతం నుంచే వెలువడ్డాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.**

హైదరాబాద్: వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ నేతల విమర్శలపై అనుమానాలకు ప్రధాన కారణం.. బీజేపీ జాతీయ నాయకత్వం.. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలుస్తోందని, పరిపాలనకు ఇబ్బంది కలగకుండా.. అడిగిందే తడువుగా అన్ని రకాలుగా సాయం చేస్తోందని, ముఖ్యంగా రుణ పరిమితి మించినప్పటికీ.. అప్పులు చేయడానికి అనుమతలిస్తూ.. జగన్‌ను కాపాడుతోందనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా.. జగన్‌పై పలు కేసులు ఉన్నప్పటికీ.. వాటి జోలికి వెళ్లకుండా, అదే విధంగా తాజాగా ఎంపీ అవినాశ్‌రెడ్డి విషయంలోనూ తెర వెనుక నుంచి జగన్‌కు ఇబ్బంది కలగకుండా కాపాడుతోందనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. దీంతో బీజేపీ నేతలు చేసిన విమర్శల్లో చిత్తుశుద్ధి ఏ పాటి అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఉనికిని చాటుకునేందుకే..

వాస్తవానికి బీజేపీ నాయకత్వానికి.. ఇప్పటికిప్పుడు ఏపీ ప్రజలు తమకు పట్టం కట్టే పరిస్థితి లేదనే విషయం స్పష్టంగా తెలుసు. అయితే 2029ని లక్ష్యంగా చేసుకున్న బీజేపీ ఇప్పటి నుంచే పునాదులు వేసుకుంటూ.. పార్టీ ఉనికిని చాటుకునేందుకే పైపై గాండ్రిపులకు దిగుతోందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అంతేకాకుండా.. దేశవ్యాప్తంగా తలపెట్టిన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా.. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆ ప్రభుత్వాలపై విమర్శలు చేసే వ్యూహాన్ని ఏపీలోనూ పాటించిందే తప్ప.. వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలు గుప్పించినా.. తమకు తక్షణం వచ్చే ప్రయోజనం లేదని పార్టీ అధిష్టానానికి తెలుసని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

### జనసేన ఊసు లేకపోవడం... మరింత అనుమానం..

బీజేపీ నిర్వహించిన జన సంపర్క్ అభియాన్ సభలో.. తమతో పొత్తులో ఉందని చెబుతున్న జనసేన పార్టీ ఊసు ఎత్తకపోవడాన్ని కూడా.. బీజేపీ విమర్శలపై చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగా మార్చాయి. ‘నిజంగానే వైసీపీని గద్దె దించాలనేదే బీజేపీ లక్ష్యమైతే.. అదే లక్ష్యంతో మొదటి నుంచి కృషి చేస్తున్న జనసేన గురించి ప్రస్తావించే వారని.. జనసేన ఊసు లేకుండా.. సాగిన ప్రసంగాలను చూస్తుంటే.. కేవలం పార్టీ ఉనికి, ప్రజల్లో పార్టీ పట్ల ఉన్న వ్యతిరేక అభిప్రాయాలకు సమాధానం ఇచ్చే ఉద్దేశమే కనిపించిందని’ విశ్లేషకులు అంటున్నారు. అంతేకాకుండా బీజేపీ నెంబర్ టు అమిత్ షా విమర్శించిన అంశాలన్నీ.. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచీ కొనసాగుతున్నవే అని.. అయితే వీటి గురించి బీజేపీ అధిష్టానికి ఇప్పుడే తెలిసిందా? అనే మాటలు సైతం వినిపిస్తున్నాయి.

### రాష్ట్ర నేతలకు సైతం లభించని ఆశీస్సులు..

ఇక.. ఏపీలో వైసీపీ ప్రభుత్వానికి బీజేపీ అధిష్టానం అండగా ఉందనడానికి.. బీజేపీ పార్టీ రాష్ట్ర నేతల్లోనే స్పష్టత ఉందనే మాటలు వినిపిస్తున్నాయి. వీటిని బలపరిచే విధంగా.. గతంలో బీజేపీ రాష్ట్ర నేతలు చేపట్టిన పలు ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు అధిష్టానం నుంచి ఆశించిన మద్దతు లభించలేదనే వాదన ఉంది. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో తప్పనిసరి పరిస్థితులో వారికి సంఘీభావం తెలిపినప్పటికీ.. పూర్తి స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిన సందర్భాలు నామమాత్రమేనని అంటున్నారు. అదే విధంగా మరోవైపు రాష్ట్ర స్థాయి నేతల్లోనూ కొందరు అధికార పార్టీకి అనుకూలురుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

### దక్షిణాదిలో ద్వారాలు మూసుకుపోకుండా..

బీజేపీ అనుసరిస్తున్న తాజా వ్యూహంలో.. దక్షిణ భారతంలో పార్టీకి ద్వారాలు మూసుకు పోకుండా చూసుకోవడం ప్రధాన ఎజెండాగా కనిపిస్తోందనే మాటలు కూడా వినిపిస్తున్నాయి. ‘కర్ణాటక ఫలితాలతో దక్షిణాదిలో ఉనికిని కోల్పోయిన బీజేపీకి.. రానున్న నెలల్లో ఎన్నికలు జరిగే ఏపీ, తెలంగాణపై దృష్టి పడింది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ పాలక పార్టీ నేతలను నయానో భయానో తమకు అనుకూలంగా మార్చుకుని.. ఈ రాష్ట్రాల్లో పార్టీకి సదరు పాలక వర్గాలు సహకరించేలా ఒప్పందాలు జరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు’ అని విశ్లేషకుల అభిప్రాయం.

### 2029 లక్ష్యంగా అడుగులు..

బీజేపీ వ్యవహార శైలిని గమనిస్తే.. ఏపీలో 2029 ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పునాదులు పేర్చుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఆ పార్టీకి రాష్ట్ర స్థాయిలో ఉన్న ఆదరణ, నేతల ఛరిష్మాను పరిగణనలోకి తీసుకుంటే.. 2024లో గెలుపు ఆశలు ఆ పార్టీకి లేవు. అయితే.. ఏపీలో బలమైన ప్రతిపక్షంగా ఉన్న టీడీపీని ఈ ఎన్నికల్లో గెలవనీయకుండా చేస్తే.. 2029నాటికి టీడీపీని నిర్వీర్యం చేసి తాము అధికారంలోకి రావొచ్చని.. అప్పటికి జగన్‌మోహన్ రెడ్డికి అన్ని రకాల అడ్డుకట్టలు వేసి తమకు అనుకూలంగా పరిస్థితులను మలుచుకోవచ్చనేది బీజేపీ అధిష్టానం ఆలోచనగా కనిపిస్తోంది. ఇదే కారణంతో ఇప్పుడు జనసేనను దూరంగా ఉంచుంతోందనే అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి. జనసేనతో కలిస్తే.. విపక్ష కూటమి మాట వస్తుందని.. అయితే టీడీపీ లేని విపక్షం లక్ష్యంగా భావిస్తున్న బీజేపీకి జనసేన అధినేత నుంచి వస్తున ఈ ప్రతిపాదన నచ్చట్లేదని విశ్లేషకులు అంటున్నారు.

**మొత్తంగా చూస్తే.. ప్రస్తుత బీజేపీ విమర్శలన్నీ.. కేవలం ప్రజల్లో నెలకొన్న అభిప్రాయాలకు సమాధానం ఇచ్చే రీతిలోనే భావించాలే తప్ప.. వైసీపీ ప్రభుత్వాన్ని నిజంగా లక్ష్యంగా చేసుకుంటే బీజేపీ వ్యూహాలు వేరే విధంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.**



## తెలంగాణ వ్యాప్తంగా ఉత్సాహంగా 2కే రన్

హైదరాబాద్ , జూన్ 12, (వాయిస్ టుడే): తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ 2కే రన్ ను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉత్సాహంగా రన్ కొనసాగింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రన్ లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి మహమూబ్ అలీ 2కే రన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, క్రీడాకారులు నిఖత్ జరీన్,

- మిగతా 2వ పేజీలో



## రాజకీయాల్లోకి కమెడియన్ సప్తగిరి

గుంటూరు, జూన్ 12, (వాయిస్ టుడే) : యాంకర్ ... సినిమాల్లో రాణిస్తూనే రాజకీయంగా మార్క్ ప్రదర్శిస్తూ తమ లక్‌ని పరీక్షించుకుంటున్నారు. ఇప్పటి వరకు హీరోలు, నటులు, నటీమణులు ఎన్నికల్లో పోటీ చేసి అసెంబ్లీ, పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. తాజాగా టాలీవుడ్‌కి చెందిన కమెడియన్ సప్తగిరి తాను కూడా రాజకీయాల్లోకి వస్తున్నానని..రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా లేదంటే ఎంపీ గానైనా పోటీ చేయడానికి సిద్దమని స్టేట్‌మెంట్ ఇచ్చాడు. పోటీ చేయడమే కాదు..ఏపీలో ప్రతిపక్ష పార్టీగా ఉన్నటువంటి టీడీపీ లో చేరబోతున్నట్లు ప్రకటించాడు హాస్యనటుడు సప్తగిరి. తాను రాయలసీమలోనే పుట్టానని..చంద్రబాబు అభివృద్ధి చూస్తూ పెరిగానని చెప్పాడు. టీడీపీని అధికారంలోకి తేవడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తానని ప్రకటించారు సప్తగిరి. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆదేశిస్తే పోటీ చేయడానికి కూడా సిద్ధమన్నారు.రాజకీయాల్లోకి వచ్చినప్పటికి సినిమాలు వదిలే ప్రసక్తి లేదని..నటిస్తూ ఉంటానని స్పష్టం చేశారు.

## ఆన్‌లైన్‌లోనే హాస్టల్ అడ్మిషన్లు



హైదరాబాద్, జూన్ 12: రాష్ట్రంలోని 703 బీసీ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలోని సీట్లను ఇకపై పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే భర్తీ చేయనున్నట్టు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఇందుకోసం రూపొందించిన https://bchostels.cgg.gov.in వెబ్‌సైట్‌ను మంత్రి సోమవారం సచివాలయంలో అధికారికంగా ప్రారంభించారు.

ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ వెబ్‌సైట్ అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో సూచించిన ఆన్‌లైన్ అడ్మిషన్ ఫాం నింపి దరఖాస్తు సమర్పించగానే ఎవరి ప్రమేయం లేకుండా వివరాలు వెరిఫికేషన్ చేసుకొని ప్రవేశం కల్పిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, బీసీ సంక్షేమ శాఖ డీడీ సంధ్య ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేపే ప్రకటన





**కాంగ్రెస్‌లోకే పొంగులేటి, జూపల్లి**

**ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కూడా!**

**రేపు ప్రెస్‌మీట్‌లో ప్రకటించనున్న నేతలు**

**అమిత్‌షా ఖమ్మం టూర్‌కు ఒకరోజు ముందే..**

**బీజేపీకి నిరాశ.. కాంగ్రెస్ పార్టీలో జోష్**

**ఖమ్మం అసెంబ్లీ బరిలోకి పొంగులేటి?**

హైదరాబాద్, జూన్ 12: బీఆర్ఎస్ బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్‌లో చేరికకు ముహూర్తం ఖరారైంది. వీరికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కూడా జత కలవనున్నారు. వీరు ముగ్గురూ కలిసి బుధవారమే హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి కాంగ్రెస్‌లో తమ చేరిక విషయాన్ని

- మిగతా 2వ పేజీలో

## ఏపీలో.. కరెంటు కష్టాలు



**తెలంగాణలో 24 గంటల ఉచిత కరెంటు**

**తొమ్మిదేళ్లలో అద్భుత ప్రగతి సాధించాం**

**ఇక్కడి నుంచి వలసలు ఆగిపోయాయి**

**ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వస్తున్నారు**

**ప్రజలంతా ధరణిని కొనసాగించాలంటున్నారు**

**కాంగ్రెస్ పార్టీ మాత్రం రద్దు చేస్తానంటోంది**

**గద్వాల బహిరంగ సభలో సీఎం కేసీఆర్**

మహబూబ్‌నగర్/గద్వాల, జూన్ 12: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ఏపీ గురించి ప్రస్తావించారు. ఏపీలో కరెంటు కష్టాలు ఉన్నాయని, తెలంగాణలో మాత్రం 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణలో కరెంటు ఉండదని, చీకట్లు కమ్ముకుంటాయని భయపెట్టారని గుర్తు చేశారు. సోమవారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా అధికారుల సమీకృత కార్యాలయాల సముదాయం, జిల్లా పోలీసు కార్యాలయంతోపాటు

- మిగతా 2వ పేజీలో

# రేపే ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)



ప్రకటించనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా బీఆర్ఎసను వీడాల్సివచ్చిన పరిస్థితులు, తాము ఎదుర్కొన్న ఇబ్బందులతోపాటు తమ భవిష్యత్తుపై నిర్ణయాన్ని కూడా ప్రకటిస్తారని తెలిసింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఖమ్మం జిల్లా పర్యటనకు సరిగ్గా ఒకరోజు ముందే కాంగ్రెసలో చేరికకు సంబంధించి వీరు ప్రకటన చేయనుండడం గమనార్హం. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాకే చెందిన నేత కావడం, ఖమ్మంలో అమిత్‌షా సభకు ముందురోజే తన నిర్ణయాన్ని వెల్లడించనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలు నియోజకవర్గాల నేతలు, మాజీ ఎమ్మెల్యేలు కూడా పొంగులేటితోపాటు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో పొంగులేటి.. కాంగ్రెస్ తరఫున ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది.

పొంగులేటి శ్రీనివాసరెడ్డి చాలా కాలంగా బీఆర్ఎస్ అధిష్ఠానంపై అసంతృప్తితో ఉన్నారు. పార్టీపై బహిరంగంగానే విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఒకదశలో అధిష్ఠానం ఆయనతో మాట్లాడినా.. పార్టీలో ఉండేందుకు ఇష్టపడలేదని సమాచారం. దీంతో సీఎం కేసీఆర్ ఒక సందర్భంలో, "పొంగులేటి పోతాడు.. వదిలేయండి" అని అంతర్గత సమావేశంలో వ్యాఖ్యానించారు. అయితే పొంగులేటి ఒంటరిగా కాకుండా.. జిల్లాలోని తన అనుచర గణాన్ని వెంట తీసుకొని మరీ పార్టీని వీడుతుండడమే కీలకంగా మారింది. ఈ మేరకు ఆయన గత కొన్నినెలలుగా నియోజకవర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ వచ్చారు. ఆ సమావేశాల్లో తన భవిష్యత్తు రాజకీయ వ్యూహంపై కూడా చర్చించారు. తొలుత బీజేపీలో చేరాలని పొంగులేటి భావించినా.. ఇందుకు ఆయన అనుచరుల నుంచి పూర్తి మద్దతు రాలేదు. దీంతో ఆయన పలు దఫాలుగా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ నేతలతో సమావేశమై చర్చలు జరిపారు. బీజేపీ చే రికల కమిటీ కన్వీనర్ ఈటల రాజేందర్‌తో, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డితో కూడా ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. కానీ, ఆ పార్టీ నుంచి తగిన భరోసా రాలేదన్నది సమాచారం. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీలో అయితేనే బాగుంటుందనే ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది.

## ప్రభుత్వ పాఠశాలకు తాళం...

(మొదటి పేజీ తరువాయి)

స్థానికుల నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో.. బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాల భవనానికి తాళం వేయడం చట్ట విరుద్ధమని అన్నారు. అయితే పాఠశాలకు తాళం ఎవరు వేశారో తెలుసుకునేందుకు పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. అదే విధంగా కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారుల, విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు ఆయన వెల్లడించారు.తెలంగాణలో 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు తెరుచుకున్నాయి. దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు ఈ ఏడాది స్కూల్‌కు వెళ్లనున్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలతో పటిష్టమైన ప్రణాళికను రూపొందించారు. తెలంగాణలో పాఠశలల సెలవులు పొడిగించారని వస్తున్న వార్తలపై విద్యాశాఖ స్పందించింది. విద్యాశాఖ సెక్రటరీ మాట్లాడుతూ... వేసవి సెలవులను 19 వరకు పొడిగించారని ఫేక్ న్యూస్ తమ దృష్టికి వచ్చిందన్నారు. అది నిజం కాదన్నారు. సెలవులను పొడిగించలేదని తేల్చి చెప్పారు. సోషల్‌మీడియాలో ఫేక్ సర్క్యులర్ వైరల్ అవుతోందని క్లారిటీ ఇచ్చారు. గతేడాది 1-8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టిన సర్కారు ఈసారి దాన్ని 9వ తరగతికి విస్తరించనుంది. అంతేకాకుండా విద్యార్థులపై చదువు భారం లేకుండా మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డే నిర్వహిస్తారు.

## చిక్కు వీడని శిరీష హత్య కేసు

**24 గంటల్లో రీపోస్టుమార్టంపై అనుమానాలు**

**లైంగిక దాడి, ఆత్మహత్య కోణంలోనూ దర్యాప్తు**

**పోలీసుల తీరుపై గ్రామస్థుల ఆగ్రహం**

**హత్యలో తండ్రి, బావ పాత్రపై అనుమానం**



పరిగి, జూన్ 12: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన శిరీష హత్య కేసు మిస్టరీగా మారింది. తొలుత హత్యగానే తేల్చిన పోలీసులు తర్వాత ఆత్మహత్య కోణంలో దర్యాప్తు చేపట్టారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం కాళ్ళాపూర్‌కు చెందిన జట్టు శిరీష (19) శనివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి గ్రామ శివారులో చెరువు దగ్గర విగతజీవిగా కనిపించింది. పోలీసులు ఆదివారం పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. సోమవారం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసుకోగా నిలిపివేశారు. వైద్యురాలిని తీసుకెళ్లి రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఇలా 24 గంటల్లోనే రెండుసార్లు పోస్టుమార్టం ఎందుకని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాగా, శిరీష కళ్లను పొడిచినట్లు, స్క్రూడ్రైవర్ లాంటి వస్తువుతో గాయపరిచినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు సమాచారం. అంత్యక్రియల తర్వాత తండ్రి జంగయ్యతోపాటు ఆమె బావ అనిల్ కూడా అదుపులోనే ఉన్నాడు. ఆదివారం శిరీష ఫోన్ నుంచి గ్రామంలో ఓ వ్యక్తికి కాల్ వెళ్లిందని గుర్తించినట్లు తెలిసింది. కాగా, శనివారం రాత్రి ఇంటి వద్ద గొడవ జరిగినప్పుడు శిరీష ఫోన్‌ను లాగేసుకున్నామని అనిల్ చెప్పినట్లు సమాచారం. పాస్‌వర్డ్ తెలియకపోవడంతో పోలీసులు సీడీఆర్ ద్వారా కాల్ హిస్టరీ సేకరించే ప్రయత్నిస్తున్నారు. కాగా, శిరీషపై లైంగిక్ దాడి జరిగిందా? ఆ తర్వాతనే హత్య చేశారా? అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జంగయ్య, అనిల్ పాత్రపైనా నిశితంగా విచారిస్తున్నారు. కాల్ డేటా ఆధారంగా గ్రామానికి చెందిన అజయ్, మహేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. కాగా, శిరీషది హత్యని స్పష్టంగా కనిపిస్తున్నా, ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్థులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మృతదేహాన్ని చూసేందుకు వెళ్లినవారు.. అన్నీ తెలిసి ఎందుకు చెప్పడం లేదని జంగయ్యపై దాడికి యత్నించారు. శిరీష హత్య వెనుక జంగయ్య, అనిల్ హస్తం ఉందని ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. ఏ విషయం తేల్చేవరకు అంత్యక్రియలు చేయనివ్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, కుటుంబ సభ్యులతోనూ గ్రామస్థులు వాగ్వాదానికి దిగారు. కొందరు మహిళలు జంగయ్యపై రెండోసారి దాడికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. నిందితులను కచ్చితంగా పట్టుకుంటామని ఎస్ఐ విఠల్‌రెడ్డి హామీ ఇవ్వడంతో అంత్యక్రియలకు అంగీకరించారు. శిరీష బాగా చదువుతుందని.. ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని అన్న శ్రీకాంత్ మీడియాకు తెలిపాడు. పోలీసుల విచారణపై అనుమానం కలుగుతోందని పేర్కొన్నాడు. మోకాళ్ల వరకే నీళు న్న చిన్న కుంటలో ఎలా ఆత్మహత్య చేసుకుంటుందని ప్రశ్నించారు. తండ్రి, బావ ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందేనని కోరాడు. జంగయ్య మాత్రం చెప్పినట్లు వినకపోతే ఒక దెబ్బ కొట్టానని.. అంతకుమించి ఏమీ తెలియదని అంటున్నాడు.

# ఏపీలో.. కరెంటు కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ శివారులో నిర్వహించిన ప్రగతి నివేదన సభలో, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడారు. "దళారులు, పైరవీలు, పట్వారీ, వీఆర్వోల వేధింపులు లేకుండా అద్భుత ఫలితాలు ఇస్తున్న ధరణిని కొనసాగించాలని ప్రతి సభలోనూ ప్రజలంతా అంటున్నారు. కానీ, దానిని రద్దు చేసి బంగాళాఖాతంలో వేస్తానని కాంగ్రెస్ పార్టీ అంటోంది. ప్రజలే కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలపాలి" అని సీఎం అన్నారు. తొమ్మిదేళ్ల తెలంగాణలో అద్భుత ప్రగతి సాధించామని, వలసలు పోయే చోటుకే.. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు పనుల కోసం వస్తున్నారని తెలిపారు. దేశంలో తలసరి ఆదాయం, తలసరి విద్యుత్తు వినియోగం, తాగునీటి సరఫరా తదితర రంగాల్లో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఐటీ ఎగుమతులు రాష్ట్ర విభజనకు ముందు రూ.56 వేల కోట్లు ఉంటే.. ఇప్పుడు రూ.2.47లక్షల కోట్లకు పెరిగిందని వివరించారు.

### వరిసాగులో నెంబర్‌వన్‌గా నిలిచాం..

వరి సాగులో పంజాబ్‌ను అధిగమించి నెంబర్‌వన్ స్థానంలో నిలిచామని సీఎం కేసీఆర్ తెలిపారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బహుజన, మైనారిటీ పిల్లల కోసం 1001 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. గట్టు ఎత్తిపోతల పథకాన్ని వేగంగా పూర్తిచేసి.. సస్యశ్యామలం చేస్తామని, కోల్పోయిన ఆర్డీఎస్ వాటాను సాధించుకున్న తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కొనసాగింపు పనులు కూడా పూర్తిచేస్తామని ప్రకటించారు. జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీకి రూ.10 లక్షలు చొప్పున, ప్రతి మండల కేంద్రానికి రూ.15 లక్షల చొప్పున కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు గద్వాల మునిసిపాలిటీకి రూ. 50 కోట్లు, మిగిలిన మూడు మునిసిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నామన్నారు.

### 12 నిమిషాల్లోనే ముగిసిన సీఎం ప్రసంగం..

బహిరంగ సభలో సీఎం కేసీఆర్ 12 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు. ధరణి విషయంలో మినహా ప్రతిపక్షాలపై, ముఖ్యంగా గద్వాల జిల్లాలో కీలక నేత ఉన్న బీజేపీపై ఎలాంటి విమర్శలు చేయలేదు. ఇతర నేతలకూ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. మొత్తం సభ 15 నిమిషాల్లోనే ముగిసింది. దీంతో సీఎం ప్రసంగం చప్పగా సాగిందంటూ కొంతమంది బహిరంగగానే చర్చించుకున్నారు. అంతకముందు కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసగౌడ్, ఎంపీలు రాములు, శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

### సీఎం సభలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల

బీఆర్ఎసలో అసంతృప్తితో ఇటీవల కాంగ్రెసలో చేరేందుకు సిద్ధమై.. పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవితో మంతనాలు జరిపిన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి సోమవారం గద్వాలలో సీఎం పర్యటనలో పాల్గొన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యేల వెంట కార్యక్రమం పూర్తయ్యే వరకు ఉన్నారు. సభా వేదికపై కూడా కూర్చున్నారు. దీంతో ఈ అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



## గులాబీ సైనికుడికి కన్నీటి వీడ్కోలు

**అశ్రునయనాల మధ్య బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ అంతిమయాత్ర**

**అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి కేటీఆర్**

**మృతదేహంపై బీఆర్ఎస్ పార్టీ జెండా కప్పి నివాళి**

**పాడె మోసిన పల్లా, సత్యవతి రాథోడ్**

**అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి, పువ్వాడ, జగదీశ్‌రెడ్డి**

**జగదీశ్వర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది: కేటీఆర్**

ములుగు, జూన్ 12: గుండెపోటుతో మృతి చెందిన కుసుమ జగదీశ్వర్‌కు కుటుంబ సభ్యులు, బంధువులు, గులాబీ శ్రేణులు కన్నీటి వీడ్కోలు పలికారు. ములుగు జిల్లాలోని స్వగ్రామం మల్లంపల్లిలో సోమవారం ఆయన అంత్యక్రియలు నిర్వహించగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఎంపీలు సంతోష్‌కుమార్, రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి ములుగుకు చేరుకొని, అక్కడినుంచి రోడ్డు మార్గంలో మల్లంపల్లికి చేరుకొన్న కేటీఆర్.. జగదీశ్వర్ మృతదేహంపై పార్టీ జెండా కప్పి, నివాళులర్పించారు. జగదీశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్రం ఏర్పడి అభివృద్ధి చెందేవరకు రెండు దశాబ్దాలుగా సీఎం కేసీఆర్ అప్పగించిన ప్రతీ పనిని విజయవంతం చేయడంలో ఒక సైనికుడిలా పనిచేసిన కుసుమ జగదీశ్వర్ మంచి నేతగా ఎదిగారని కొనియాడారు. ఇటీవల జిల్లాలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో తనతోపాటు చురుగ్గా పాల్గొన్న జగదీశ్వర్ హఠాన్మరణం చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని చెప్పారు.

## సాక్సులకు, చెప్పులకు తేడా తెలియని ఫాల్తుగాళ్లు

**ప్రకాశ్ జవదేకర్ దైవ భక్తి ఉన్న నేత**

**చెప్పులేసుకుని ఆలయంలోకి వెళ్లేంత మూర్ఖుడు కాదు**

**73 ఏళ్ల వ్యక్తిపై ఇంత దుర్మార్గపు ప్రచారమా?**

**సాక్సులకు, చెప్పులకు తేడా తెలియని ఫాల్తుగాళ్లు చేస్తున్న దుష్ప్రచారమిది**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపాటు**



కరీంనగర్ : కేంద్ర మాజీమంత్రి ప్రకాశ్ జవదేకర్ చెప్పులేసుకుని వేములవాడ రాజన్న ఆలయంలోకి వెళ్లారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. 73 ఏళ్ల ప్రకాశ్ జవదేకర్ దైవ భక్తుడు. చెప్పులేసుకుని ఆలయంలోకి వెళ్లేంత మూర్ఖుడు కాదు...చెప్పులు విడిచి సాక్సులతో ఆలయంలోకి వెళ్లారు. నేను వారితోనే ఉన్నా."అని స్పష్టం చేశారు. సాక్సులకు, చెప్పులకు తేడా తెలియని ఫాల్తుగాళ్లు చేసే ప్రచారాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అయ్యగారిని అడిగితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. కరీంనగర్ లో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులను పర్యవేక్షించడానికి ని టవర్ సర్కిల్ వద్దకు వచ్చిన బండి సంజయ్ వద్ద మీడియా ప్రతినిధులు ఈ అంశాన్ని ప్రస్తావించగా పైవిధంగా బదులిచ్చారు. ప్రకాశ్ జవదేకర్ వయసు 73 ఏండ్ల పెద్దాయన. నడుస్తుంటే జారి కింద పడబోతే పట్టుకున్నా... దానిని కూడా ఫాల్తుగాళ్లు రాద్ధాంతం చేస్తారా? అంటూ మండిపడ్డారు. మరోవైపు, కేంద్ర మాజీమంత్రి ప్రకాశ్ జవదేకర్ చెప్పులేసుకుని వేములవాడ రాజన్న ఆలయంలోకి వచ్చారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని వేములవాడ రాజరాజేశ్వర ఆలయ పూజారులు ఖండించారు.

# తెలంగాణ వ్యాప్తంగా ఉత్సాహంగా 2కే రన్

(మొదటి పేజీ తరువాయి)

ఈషా సింగ్, గాయకులు మంగ్లీ, రామ్ మిర్యాల, సినీ నటి శ్రీలీల పాల్గొన్నారు. నాలుగు వేలకుపైనా జనాలు ఈ రన్ లో పాల్గొన్నారు. ఈ తెలంగాణా రన్ ప్రారంభోత్సవానికి ముందు ప్రముఖ గాయకులు మంగ్లీ, రామ్ లు ఆలపించిన తెలంగాణా పాటలు హాజరైన యువతీ, యువకులను పెద్ద ఎత్తున ఆకట్టు కున్నాయి. దాదాపు 4 వేలకు పైగా రన్నర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి ప్రతిభింబించేలా బోనాలు, బతుకమ్మలతో సహా పోలీస్ అశ్విక దళం, డప్పులు, ఇతర నృత్యాలతో హోరెత్తించారు. 2K, 5K తెలంగాణా రన్ లను రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్ లు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

### దేశంలోనే నెంబర్ వన్ సీఎం కేసీఆర్: మంత్రి మహమూద్ అలీ

రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో శరవేగంగా పురోగమనానికి ప్రధాన కారణమైన రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ దేశంలోనే నెంబర్ వన్ సీఎం అని ప్రశంసించారు. మరే ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధితో తెలంగాణా రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందని పేర్కొన్నారు.

### తెలంగాణా కు మంచి కీర్తి, ప్రతిష్టలు తేవాలి: మంత్రి శ్రీనివాస్ గౌడ్



ఐటీ పారిశ్రామిక రంగాల్లో తెలంగాణా రాష్ట్రంతో మరే రాష్ట్రం పోటీ పడడం లేదని, ఇదే విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో యువత బాగస్వామ్యం వహించాలని రాష్ట్ర యువజన, సాంస్కృతిక శాఖ మంత్రి వీ. శ్రీనివాస గౌడ్ పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను అంత్యంత సమర్థవంతంగా అమలు చేస్తూ తెలంగాణా రాష్ట్రానికే తెలంగాణా ఆదర్శనంగా నిలిచిందని అన్నారు. మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి మాట్లాడుతూ.. దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహ స్ఫూర్తిగా తెలంగాణా రన్ ను నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలో జరిగిన అప్రతిహాత అభివృద్ధిని మరోసారి ప్రజలకు వివరించేందుకు దశాబ్ది ఉత్సవాలు ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణా రాష్ట్రం సురక్షిత నగరంతోపాటు ఆరోగ్యవంతమైన రాష్ట్రమని అన్నారు. వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే మేటిగా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారిణి ఈషా సింగ్, సినీ నటి శ్రీలీలలు కూడా పాల్గొని మాట్లాడారు. అలాగే జీహెచ్ఎంసీ కమీషనర్ లోకేష్ కుమార్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, ఐజీ రమేష్ రెడ్డిలతో సహా పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### సూర్యాపేట జిల్లా

అలాగే సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రన్ ను ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి మంత్రి జగదీశ్ రెడ్డి ప్రారంభించారు. మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో మంత్రి మల్లారెడ్డి, ఎంపీ సంతోష్ కుమార్ తెలంగాణ రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కలెక్టర్ అమయ్ కుమార్, రాచకొండ సీపీ చౌహాన్ పాల్గొన్నారు. అంతేకాకుండా వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రన్ ను మంత్రి నిరంజన్ రెడ్డి, రంగారెడ్డిలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జగిత్యాల జిల్లా ధర్మపురిలో మంత్రి కొప్పుల ఈశ్వర్, నల్లగొండ పట్టణంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, కామారెడ్డిలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి ఖిల్లాపై తిరంగా యాత్ర నిర్వహించారు. కోట వద్ద జాతీయ జెండా ఎగురవేశారు.

# ఎమ్మార్వోను నిలదీసిన రాగిడి



ఉప్పల్:జూన్ 12:(వాయిస్ టుడే న్యూస్): బీసీ కుల వృత్తుల వాళ్లకు లక్ష రూపాయలుఆర్థికసాయం అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం బీసీలో అందరికీ ఇది వర్తింప చేస్తుందా? అని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి నిలదీశారు. ఉప్పల్ మండల్ రెవెన్యూ ఆఫీస్ వద్ద కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం, పడి కాపలా కాస్తున్న మహిళలను కలిసిన రాగిడి లక్ష్మారెడ్డి, బీసీ కుల వృత్తుల వాళ్లకు లక్ష రూపాయలుఆర్థికసాయం పథకం కొరకు మహిళలు తము పడుతున్న ఇబ్బందులను, రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయమై రాగిడి లక్ష్మారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసారి ఎన్నికలు ఉన్న తరుణంలో కొత్త కొత్త పథకాలు తీసుకొస్తూ ప్రజలను మభ్యపెడుతూ, పథకాలను అమలు చేయుటలో విఫలమవడం అదేవిధంగా పథకాలకు పలు రకాల కండిషన్లు పెట్టడం అయోమయానికి గురి చేయడం అలవాటైపోయిందని ఎద్దేవా చేశారు.

ఈ పథకం దరఖాస్తుల కోసం మీ సేవకు వెళితే కొన్ని క్యాస్ట్ లకే అని సమాధానం, రెండు రోజులుగా అప్లికేషన్ సర్వర్ డౌన్, ఇచ్చిన రెండు వారాల గడువులో రెండు రోజులు వృథా ఈ స్కీం లలో ఎన్నో కండిషన్లు పెట్టిన ప్రభుత్వం ఆదాయం సర్టిఫికెట్ కుల ధ్రువీకరణ సర్టిఫికేట్ ఇతర స్కీముల ద్వారా 50వేల రూపాయలు లబ్ధి పొందిన వాళ్లుఅనర్హులుగా ప్రకటించడం. ఇతర కండిషన్లు పెట్టి ప్రజలను అయోమయానికి గురిచేసి వారికి ఆ పథకాలు అందకుండా పరోక్షంగా ఆడుతున్న నాటకం అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. వచ్చిన మహిళలకు త్వరగా అంటే ఒకటి రెండు రోజుల్లో వారికి కుల దృవీకరణ పత్రం, మరియు ఆదయ దృవ కిరణ పత్రం వెంటనే అందజేయాలని ఎమ్మార్వోనీ ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ శెట్టి, పలకల నరసింహారెడ్డి, టిపిసిసి మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైనార్టీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, రాఘవ, వినయ్ ఆమీర్ తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి చెంగిచర్ల చౌరస్తా గ్రౌండ్‌లో 2కె రన్‌ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

మేడిపల్లి,జూన్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు రాష్ట్ర పోలీసు వారి ఆధ్వర్యంలో మేడిపల్లి చెంగిచర్ల చౌరస్తా వద్ద గల గ్రౌండ్ లో మేడ్చల్ నియోజక వర్గం పరిధిలో నిర్వహించిన తెలంగాణ రన్ కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖామాత్యులు చామకూర మల్లారెడ్డి,ఎంపి. సంతోష్ రావు గారు ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, రాచకొండ కమీషనర్ డీఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ అభిషేక్,డీసీపీ జానకి, పీర్జాదిగూడ మేయర్ వెంకట్ రెడ్డి,జవహర్ నగర్ మేయర్ కావ్య, పోచారం చైర్మన్ కొండల్ రెడ్డి,ఘట్ కేసర్ చైర్మన్ పావని,కార్పొరేటర్లు,కో అప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు, విద్యార్థులు, నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 2కె రన్ యందు పాల్గొన్నారు.

## తెలంగాణ రన్‌లో పాల్గొన్న మేయర్ సామల బుచ్చి రెడ్డి




బోడుప్పల్, జూన్ 13 (వాయిస్ టుడే ): తెలంగాణ దశబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు రాష్ట్ర పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో మేడిపల్లి చెంగిచర్ల చౌరస్తా వద్ద గల గ్రౌండ్ లో మేడ్చల్ నియోజక వర్గం పరిధిలో నిర్వహించిన తెలంగాణ రన్ కార్యక్రమం లో కార్మిక శాఖామాత్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి మరియు( ఎం పి ) సంతోష్ కుమార్ ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి , డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, బి ఆర్ ఎస్ ఆధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్లు , కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, మరియు రాచకొండ కమీషనర్ డ్స్ చౌహన్, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ అభిషేక్ , DCP జానకి , పీర్జాదిగూడ మేయర్ వెంకట్ రెడ్డి ,జవహర్ నగర్ మేయర్ కావ్య, పోచారం చైర్మన్ కొండల్ రెడ్డి, ఘట్ కేసర్ చైర్మన్ పావని,కార్పొరేటర్లు,కో అప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, విద్యార్థులు, నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 2K రన్ యందు పాల్గొని విజయవంతం చేశారు.

# తెలంగాణ రన్ కుసుమ జగదీష్‌కు అంకితం

## ప్రజలందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎంపీ సంతోష్ కుమార్





మేడిపల్లి, జూన్ 13 (వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పిర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చెంగిచర్ల నుండి డెకాథ్లాన్ వరకు మూడు కిలోమీటర్ల తెలంగాణ రాన్ ని నిర్వహించారు.తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని సీఎం కేసీఆర్ వెంట నడిచిన ఉద్యమకారుడు, ములుగు జడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ కు సంతాప సూచికగా రెండు నిమిషాలు పాటు మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ శ్రీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ బహుముఖ రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. శాంతి భద్రతలు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పోలీసు వ్యవస్థ శాంతి భద్రతలను అదుపులో ఉంచడంతోనే అభివృద్ధి సాధ్యం అయిందని, ఇతర రాష్ట్రాలు కొన్ని దశాబ్దాలుగా సాధించలేని అభివృద్ధి తెలంగాణ దశాబ్ద కాలంలోనే సాధించగలి గామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేర పరిశోధన వేగవంతం అయిందని, నేరశాతం కూడా తగ్గుముఖం పట్టిందని, పోలీసు శాఖలోని వివిధ విభాగాల సమన్వయంతో ఎటువంటి నేరం అయినా ఒకే రోజులో నేరస్తులను పట్టుకునే స్థాయికి రాష్ట్ర పోలీసు శాఖ చేరుకుందని పేర్కొన్నారు.

మినిస్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ విధానాల వల్ల మౌలిక వసతుల కల్పనతో పాటు, ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు ప్రజలకు అందాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని శాంతి భద్రతల పరంగా ఉన్నత స్థానంలో ఉంచడానికి రాష్ట్ర పోలీసులు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారన్నారు.రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ డిఎస్ చౌహాన్ ఐపీఎస్ మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలు జరగకుండా, శాంతి భద్రతల పరంగా ప్రశాంతంగా ఉంచడానికి రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారన్నారు. ఈవ్ టీజింగ్, మహిళల మీద వేధింపులు, చైన్ స్నాచింగ్, డ్రగ్స్ అక్రమ రవాణా, వాహనాల తప్పుడు నంబర్ ప్లేట్లు వంటి ఎన్నో రకాల నేరాల మీద కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అందువల్లే రాచకొండ పరిధిలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడ మొక్కలు నాటారు. మంత్రి మల్లారెడ్డి, డిసిపి మల్కాజిగిరి జానకి ఐపిఎస్, మేడ్చల్ కలెక్టర్ అమెయ్ కుమార్, ఎస్ఓటి డీసీపీలు గిరిధర్, మురళిధర్, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, గ్రీన్ ఇండియా చాలెంజ్ కో ఫౌండర్ రాఘవ, మల్కాజిగిరి ఏసిపి నరేష్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంలో ముందంజ

## కూకట్‌పల్లి పోలీసుల టు కే రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, జూన్ 12 (వాయిస్ టుడే ) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రెండు కళ్ళల ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లిలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి 2కే రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూకట్ పల్లి నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, తెలంగాణ రాకముందు నీళ్లు లేక రోడ్లు లేక ఇబ్బందులు పడేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొమ్మిది సంవత్సరాలలో రోడ్లు డ్రైనేజీలతోపాటుగా శాశ్వతంగా మంచినీటి సమస్యను నిర్మూలించామని అన్నారు. ఐడిఎల్ చెరువు వద్ద వాకర్సు రన్నింగ్ చేయడం కోసం వాకింగ్ ట్రాక్ ను కూడా ఏర్పాటు చేశామని రాబోయే రోజుల్లో 19 కోట్ల రూపాయలతో ఐడిఎల్ చెరువు చుట్టూ కూడా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం ఒక విజన్ తో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారు రాష్ట్రంను దేశంలో మొదటి స్థానంలో నిలబెట్టిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపి చంద్రశేఖర్, సిఐ సురేందర్ గౌడ్, డీసీ లు రవి కుమార్, రవీంద్ర, పోలీసులు, స్థానికులు పాల్గొన్నారు.



## రాచకొండ పోలీస్ కమిషనరెట్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రన్

ఉప్పల్: జూన్ 12:(వాయిస్ టుడే) : తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనరెట్ వారి ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్ నుండి ఉప్పల్ బగాయత్ వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి విచ్చేసి జెండా ఊపి తెలంగాణ రన్‌ను ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు ఉప్పల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి, కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాచారం ఇన్స్పెక్టర్, పోలీస్ సిబ్బంది మరియు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి,వారి సిబ్బంది,ఉప్పల్ ఎమ్మార్వో గౌతం కుమార్, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్. యువకులు పాల్గొన్నారు.



## బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు ఆర్థిక సహాయం

ఉప్పల్,జూన్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ ఓల్డ్ భారత్ నగర్ లో మహమ్మద్ ఇర్ఫాన్ కి గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా,సామాజిక కార్యక్రమాలు బండారి లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్ అడ్వకేట్, అన్య బాలకృష్ణ , బాషపల్లి నిరంజన్ చారి, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అదిల్ పాషా,గజ్జెల సత్యరాజ్ గౌడ్, అల్వాల నాగరాజు, మస్తాన్ భాయ్, రావుల నవీన్ గౌడ్, నవీన్ చారి, మధు, మరియు బి ఎల్ ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి మల్లారెడ్డి



పిర్జాదిగూడ, జూన్ 13 ( వాయిస్ టుడే ): (ఇ సి ఐ ఎల్) లోని వర్ల గార్డెన్ లో జరిగిన శ్రీమతి పల్లె దుర్గా శంకర్ గౌడ్ దంపతుల కుమారుడు (పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ సోదరుడి) రిసెప్షన్ లో పాల్గొని వదు వరులను ఆశీర్వదించిన మంత్రి చామకూర మల్లారెడ్డి , ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి , మరియు మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా గర్జన బహిరంగ సభకు సిపిఐ పార్టీ




మేడిపల్లి, జూన్ 13 (వాయిస్ టుడే) : మేడిపల్లి మండలం లోని సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రజా గర్జన సభకు వందలాది మందిగా కార్యకర్తలతో బయలుదేరడం జరిగిందని విన్నవించారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వికలాంగులు



కూకట్‌పల్లి, జూన్ 12 (వాయిస్ టుడే ) : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేపీహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు మరో వెయ్యి రూపాయలు అదనంగా పింఛను పెంచిన నేపథ్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన వికలాంగులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం పదేళ్ల కాలంలో వందేళ్ల అభివృద్ధి సాధించిందని నేడు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటి నాయకుడిని తిరిగి ప్రజలు మళ్లీ ఎన్నుకుంటారని ఆశా భావం వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా మారిందని, నేడు అన్ని మౌలిక సదుపాయాలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీ రాజేష్, హనుమంతరావు, రాంబాబు నాయుడు, పాతూరి గోపి, భవాని, భారతి, రమాదేవి, లతా, పద్మా రెడ్డి, వెంకట్ రెడ్డి హేమ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతూ కొత్త లక్ష్మణ్ పటేల్

## కరీంనగర్లో విద్యావంతుల వేదిక సదస్సు

కరీంనగర్ జూన్ 12(వాయిస్ టుడే): తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ కరీంనగర్ లో త్వరలో విద్యావంతుల వేదిక సదస్సు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ అన్నారు కరీంనగర్ లోని సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి విద్యావంతులతో చర్చించి కరీంనగర్లో సదస్సు సక్సెస్ చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. ఇందులో భాగంగానే కరీంనగర్లో సమావేశంలో పాల్గొని చర్చించారు. ఈ సమావేశంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శి సూదుల వెంకటరమణ పటేల్, కామినేని మధుసూదన్ పటేల్, రాచమల్ల సుగుణాకర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



## అమెరికన్ ప్రోగ్రెస్సివ్ తెలుగు అసోసియేషన్ సభ్యులను కలిసి డైరీ అందించిన మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం

హైదరాబాద్ జూన్ 12(వాయిస్ టుడే): అమెరికన్ ప్రోగ్రెస్సివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్నటువంటి కాపు, మున్నూరు కాపులలో బీద విద్యార్థులకు మెరిట్ ఉండి ఇంట్లో ఆర్థిక పరిస్థితుల వల్ల చదువుకోలేని విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ఆర్థిక సహాయం చేస్తున్నారు. గత పది సంవత్సరాలనుండి ఇప్పటి వరకు దాదాపు ఇరవై ఐదు కోట్ల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంస్థ ప్రెసిడెంట్ ఉదయ భాస్కర్ కొట్టె మాట్లాడుతూ ఈ యొక్క సంస్థను స్థాపించి పదిహేను సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అమెరికా లోని అట్లాంటలో సెప్టెంబర్లో జరుపబోయే అవతరణదినోత్సవలలో భాగంగా జరుప తలపెట్టిన సంస్కృతిక కార్యక్రమాలలో పెద్ద ఎత్తున తెలుగు కాపు మున్నూరు కాపు కుటుంబ సభ్యులు పాల్గొనాలని వారికీ అన్ని విధాలా సహాయ సహకారాలు అందచేసి తగు ఏర్పాట్లు చేయగలమని తెలియజేసారు. ఈ కార్యక్రమములో , తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, ఫోరమ్ ముఖ్య సలహా దారులు చందు జనార్దన్, గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం జనరల్ సెక్రటరీ పెరుక రమేష్ పటేల్, పూల తిరుమల్ పటేల్, పటేల్ యూత్ ఫోర్స్ సభ్యులు తేజ పటేల్, అభిషేక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఎ సి ఎస్ రాజీనామా



మక్తల్ 12(వాయిస్ టుడే): నారాయణపేట జిల్లా నర్వ మండల పీ ఏ సీ ఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. గత కొన్ని రోజులుగా తనకు పై వస్తున్న ఆరోపణలు, డైరెక్టర్లు అంతా కుమ్మక్కై తనను ఒంటరి చేయడం, తనపై అవిశ్వాస తీర్మానం తీసుకురావడం తదితర అంశాల వల్ల తన పదవికి రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు. తన రాజీనామా పత్రాన్ని సీ వో దిలీప్ కు అందజేశారు.

## వైభవంగా ప్రారంభమైన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తి మరియు నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

కరీంనగర్, జూన్ 12 (వాయిస్ టుడే): కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తి మరియు నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం. ఈ మహోత్సవంలో మొదటి రోజు విశ్వక్సేనారాధన వాసుదేవ పుణ్యావాచనం రక్షాబంధనం ఋ త్విక్ వరుణము మొదలగు కార్యక్రమాలు జరిగాయి. ఈ మహోత్సవంలో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ ఈ మహోత్సవం 12,13,14 తేదీలలో మూడు రోజుల పాటు కొనసాగు తుందని బుధవారం ఉదయం 6 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాణ ప్రతిష్ట మరియు నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయని ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారులు సత్య వర్ధన్ భాను వర్ధన్ సంతోష్ అనిల్ మరియు భక్తులు పాల్గొన్నారు.



## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### ఇల్లంతకుంట మండల వైస్ ఎం.పి.పి సుదగోని శ్రీనాథ్ గౌడ్

ఇల్లంతకుంట, పేద ప్రజలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ పథకమని ఇల్లంతకుంట మండల వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ అన్నారు.మండలంలోని వంతడుపుల గ్రామంలో దురుముట్ల నర్సయ్య కి 18000 రూపాయల చెక్కును, రహీంఖాన్ పేట గ్రామంలో భారతమ్మ కి 18000 చెక్కు,సుధాకర్ కి 30000 రూపాయల చెక్కులను సర్పంచ్ లు కట్ట వెంకట్ రెడ్డి , బిలవేణి పర్శరాములతో కలిసి వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని అన్నారు. ఈ సందర్భంగా మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కట్ట వెంకట్ రెడ్డి ,బిలవేణి పర్శరాములు, ఉప సర్పంచ్ బత్తిని కావ్య - స్వామి , వార్డు సభ్యులు అన్నాడి నవీన్ రెడ్డి, శ్రీనివాస్, నరేష్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ఇచ్చి పెద్దమనసు చాటుకున్న ఎమ్మెల్యే నన్నపునేని

వరంగల్(వాయిస్ టుడే ): ప్రజలకు అండగా తోడుగా నిలవాలన్నదే ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మొదటి లక్ష్యం.. నమ్మి ఆశీర్వదించిన ప్రజలకు తనవంతుగా సేవ చేయాలి వారికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో నిరంతరం అపదన్న వారికి అండగా నిరుపేదలకు తోడుగా ఉంటాడు ఎమ్మెల్యే నన్నపునేని... పేదవారి కళ్ళల్లో ఆనందం చూడటం తన ఆనందంగా బావిస్తాడు ఎందుకంటే తాను పేదరికం నుండి వచ్చిన వ్యక్తి పేదల బాదలు తనకు తెలుసు అందుకే నేడు చింతల్ ప్రాంతానికి చెందిన సమిన 10వ తరగతి పూర్తి చేసుకొని ఇంటర్ కాలేజ్ వెళ్ళడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు రవాణా సౌకర్యం లేక బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగ వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమినకు కాలేజ్ వెళ్ళడానికి సైకిల్ కొనిచ్చి తన పెద్ద మనసును చాటుకున్నారు. నరేందర్ ఇప్పటికి ఇలాంటి సహాయలు ఎన్నో చేస్తూ తన ఉదారతను చాటుకున్నారంటూ చుట్టూ ఉన్న జనాలు ఎమ్మెల్యేకు అభినందనల వర్షం కురిపించారు





## సత్వర సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### - జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

కరీంనగర్, జూన్ 12 (వాయిస్ టుడే): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 158 ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులతో అర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 158 దరఖాస్తులను స్వీకరించగా అందులో మున్సిపల్ కార్పోరేషన్ కు 18, తహసీల్దార్ కొత్తపల్లి 10, తహసీల్దార్ చిగురుమామిడి 08 ఫిర్యాదులురాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 122 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి.వి. శ్యాంప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్, ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## పిల్లలను పనిలో పెట్టుకోకూడదు: డీసీపీఓ శాంత



కరీంనగర్, జూన్ 12 (వాయిస్ టుడే): 12 జూన్ ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ లోని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు బాలల పరిరక్షణ పథకం వారి ఆధ్వర్యంలో భగత్ నగర్, టవర్ సర్కిల్, కోర్ట్, మానకొండూర్, గంగాధర, ఏరియాలలో, మెకానిక్ షాప్ లు, బేకరీ లు, హొటల్స్ అన్ని తనిఖీ చేసి పిల్లలను పనిలో పెట్టుకోకూడదు అని అవగాహన కల్పించారు, పిల్లలు లేని షాపలలో బాల కార్మికులను పెట్టుకొనందుకు ధన్యవాదములు అనే స్టికర్ ని అంటించారు, బాలల పరిరక్షణ పథకం డీసీపీఓ శాంత మాట్లాడుతూ పిల్లలను ఎవరు కూడా పనిలో పెట్టుకోకూడదు అని, ఎవరికీ అయినా ఏదైనా ఇబ్బందులు ఉంటే మమల్ని సంప్రదించండి వారికీ కావాల్సిన సహాయం చేస్తాం అని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతు బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) సవరణ చట్టం, 2016 ప్రకారం, 14 సంవత్సరాల లోపు పిల్లలు ఎక్కడ కూడా పనిలో పెట్టుకోకూడదు, అందరు బడికి వెళ్ళాలి అని అన్నారు, 15 నుండి 18 సంవత్సరాల పిల్లలు ప్రమాద కరమైన పనులు చేయకూడదు అని అన్నారు, సొంత షాప్ లలో కూడా పాఠశాల సమయంలో పని చేయకూడదు అని అన్నారు. ఈ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక స్టికర్ కార్యక్రమం ఈ నెల మొత్తం చేస్తామని, ఒకవేళ ఎవరైనా బాల కార్మికులు ఉంటే బాల కార్మిక అధికారుల సహాయంతో పిల్లలను రక్షించి బడిలో చేర్పిస్తాం అని అన్నారు, బాల కార్మికులు కనిపిస్తే 1098 ఉచిత నెంబర్ కు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ సిపిఓ రాజు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టీం పుష్పలత, మమత, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణలో కరీంనగర్ జిల్లా ముందుండాలి

### రన్ చేద్దాం ఫిట్నెస్ గా ఉందాం

### కరీంనగర్లో ఘనంగా తెలంగాణ 2కే రన్

### జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్



కరీంనగర్, జూన్ 12 (వాయిస్ టుడే): యువత ఫిట్నెస్ గా ఉండి తెలంగాణలో కరీంనగర్ జిల్లా ఆరోగ్యపరంగా ముందుండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం కరీంనగర్ కమీషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన 2కె రన్ ను అయన పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు తో కలసి జెండా ఊపి 2కె రన్ ను అంబేద్కర్ స్టేడియం వద్ద ప్రారంభించారు. ఈ 2k రన్ అంబేద్కర్ స్టేడియం నుండి ప్రారంభమై తిరుమల నగర్ చౌరస్తా, భగత్ నగర్ - కలెక్టరేట్ - ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండకు చేరుకుంది. క్రీడాజ్యోతిని చేతబూని అధికారులు, వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు ఈ రన్ లో పాల్గొన్నారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు చెందిన పోలీసులతోపాటు, వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాలకు చెందిన ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. వి.కర్ణన్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో ప్రగతిపథంలో ముందుకుసాగుతోందన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సురక్ష దినోత్సవం కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయని చెప్పారు. దశాబ్ది ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా నలుమూలల నుండి కార్యక్రమాలు జరుగుతున్నవని పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవ కార్యక్రమాలు అహ్లాదకరమైన వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. అభివృద్ధిని చాటుతూ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు అన్నివర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తమవంతు సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు. అభివృద్ధిలో ప్రభుత్వం ఎన్నో మైలురాళ్ళను అధిగమిస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనీల్ కుమార్, అడిషనల్ కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్యాంప్రసాద్ లాల్, డిసిపిలు ఎస్ శ్రీనివాస్ (శాంతిభద్రతలు), జి చంద్రమోహన్, యం భీంరావు (సిఎఆర్), పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమాన్పూర్లో అంబేద్కర్ విగ్రహానికి అవమానం

### కొత్తపల్లి మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్

కరీంనగర్, జూన్ 12 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని స్థానిక పద్మనగర్ నుండి ఒద్యారం వరకు కొనసాగుతున్న 4 వరుసల రోడ్డు మరమ్మతులో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న రోడ్డు వెడల్పు కార్యచరణ అందరికీ తెలిసిందే. ఈ రోడ్డు వెడల్పు మరమ్మత్తుల పనుల నిర్వహణలో కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనిలోని ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం రోడ్డుకు అడ్డంగా ఉందని అన్యాయంగా తీసివేయడం జరిగింది. కమాన్ పూర్ గ్రామంలోని దళిత ప్రజలు దళిత సమాజం ఈ విషయంపై ప్రశ్నించగా ఈ రోడ్డు మరమ్మత్తుల కాంట్రాక్టర్ అయ్యప్ప కన్స్ట్రక్షన్ యాజమాన్యం సానుకూలంగా స్పందించకపోగా, ఎటువంటి బాధ్యత లేకుండా మాకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకే మేము ఈ కార్య నిర్వహణ చేపడుతున్నామని, ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ ఎమ్మెల్యే మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకే ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. కానీ ఈ విషయంపై కమాన్పూర్ గ్రామ ప్రజలు దళిత సమాజం ఎంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని రాసి దేశానికి దశ దిశను చూపించిన ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎటువంటి విలువను ఇవ్వకుండా యావత్ దళిత సమాజాన్ని కించపరుస్తూ అధికార పార్టీ నేతలు వివరిస్తున్న తీరు చాలా బాధాకరమని, కమిషన్ల కోసం పనిచేస్తున్న నేతలు దేశానికి ఎన్నో రకాలుగా సేవ చేసిన మేధావులను మర్చిపోవడం సిగ్గుచేటని, ఈ దురంకార చర్యతో స్థానిక మంత్రి యావత్ దళిత సమాజాన్ని అవమానించినట్టుగా భావించాలని, ఈ విషయంపై తమ పోరాటం ఆగదని, ఎక్కడ నుండి తీసివేశారు అక్కడే అంబేద్కర్ విగ్రహాన్ని నాలుగు కూడల్ల మధ్య ప్రతిష్టించి వారికి తగిన మర్యాదను ఇవ్వాలని ధ్వజమెత్తారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానాన్ని కరీంనగర్ దళిత సమాజం ఖండించాలని, నాయకులందరూ కమాన్ పూర్ గ్రామానికి విచ్చేసి ఇక్కడ అంబేద్కర్కి జరుగుతున్న అవమాన హేళన చర్యను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.



# సిరిసిల్లలో ఉత్సాహభరితంగా 2 కె రన్

## నేతన్న చౌక్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు కొనసాగిన 2కె రన్.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్లకార్డులు

రాజన్న సిరిసిల్ల, జూన్ 12 (వాయిస్ టుడే): సోమవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం నేతన్న చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు తెలంగాణ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, పోలీస్ సిబ్బంది, 17 వ బెటాలియన్ సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలుపు రంగు టీ షర్టులను ధరించి, పెద్ద ఎత్తులో తెలంగాణ రన్ లో భాగస్వామ్యం కావడం తెలంగాణ దశాబ్ద కాలం ప్రగతికి అద్దం పట్టింది.

జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత పదేండ్లలో సాధించిన ప్రగతిని దేశ నలుమూలలా తెలియజేసేలా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతీ ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయడం ముఖ్యమని అన్నారు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ ను నిర్వహించుకున్నామని, వ్యాయామం, క్రీడల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. అందరికీ ఫిట్ నెస్ చాలా ముఖ్యమని, తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్ శాఖకు, భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 22 వ తేదీ వరకు




రోజుకో కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని అన్నారు. దశాబ్ది వేడుకల స్ఫూర్తితో మరో దశాబ్ద కాలానికి ప్రణాళిక వేసుకోవచ్చని తెలిపారు. వ్యాయామం చేయడం ద్వారా ప్రతీ ఒక్కరికీ మానసిక, శారీరక ఫిట్ నెస్ కలుగుతుందని అన్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి తెలంగాణ రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర టెక్స్ టైల్, పవర్ లూమ్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని, ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలందరికీ క్షేత్ర స్థాయిలో తెలియజేయాలని అన్నారు. ఈరోజు నిర్వహించిన తెలంగాణ రన్ లో పాల్గొన్న సందర్భంగా రాష్ట్ర ఉద్యమ సమయంలో నిర్వహించిన రన్ ఫర్ తెలంగాణ అనే కార్యక్రమం గుర్తుకు వచ్చిందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య మాట్లాడుతూ జరిగిన అభివృద్ధిని క్షేత్రస్థాయిలో తెలిపేలా, దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.అనంతరం రన్ లో పాల్గొన్న వారందరికీ మెడల్స్ అందజేశారు. తెలంగాణ రన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మహిళల రక్షణకు, మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తూ, వినూత్నంగా రూపొందించిన ప్లకార్డులు తెలంగాణ రన్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరినీ ఆకట్టుకున్నాయి. అదనపు ఎస్పీ చంద్రయ్య, 17 వ బెటాలియన్ ఇంఛార్జి కమాండెంట్ జయరాజు, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఉపేందర్ రావు, అసిస్టెంట్ కమాండెంట్ పార్థసారథి రెడ్డి, సిఐ లు అనిల్ కుమార్, ఉపేందర్, మొగిలి, వెంకటేష్, రజినికాంత్,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలలు జాతి సంపద- బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### జిల్లా న్యాయమూర్తి మురళీ మోహన్

భువనగిరి,జూన్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి):- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం దేశంలోని ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో, రక్షణగా, స్వేచ్ఛగా జీవించే హక్కును కల్గి ఉన్నామని,ఆ హక్కుల రక్షణకు మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మురళీ మోహన్ పిలుపునిచ్చారు. అన్ని రకాల సంఘాలు, అధికారులు,బాలల పరిరక్షణ కమిటీలు సమన్వయం తో పనిచేసి యాదాద్రి భువనగిరి జిల్లా ను ఫాలో కార్మిక రహిత జిల్లాగా గుర్తింపు తేవాలని కోరారు. “పిల్లలు భారత జాతి సంపద” అని,ఆ సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బాలకార్మిక వ్యవస్థను, బాల్య వివాహాల గురించి అవగాహన కల్గించడం ద్వారా ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం పారా లీగల్ వాలంటీర్లు మీతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఆర్టికల్ -39 ప్రకారం పేదల, లైంగిక వేధింపులకు గురి అయినవారికి, పకృతి వైపరిత్యాల బాధితులకు, వికలాంగులు, పిల్లలు, స్త్రీ లు, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తామన్నారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సు లో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్మిక శాఖాధికారి మొయినుద్దీన్,, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఎర్ర శివరాజ్, కూనగళ్ళ మల్లేశం, అడ్మిన్ లావణ్య,సఖి న్యాయవాది సుమలత, ప్రాజెక్టు డైరెక్టర్ మత్స్యగిరి,పారా లీగల్ వాలంటీర్లు కొడారి వెంకటేష్,బొక్క రాంబాయి,కే. శ్రీశైలం, హీరాలాల్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సురుపంగ శివలింగం,మమత, శ్రీ రాముల నాగరాజు,భాను,ఇటుకల లావణ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ కోసమే బండి సంజయ్ స్మార్ట్ సిటీ పనుల పరిశీలన

### సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్

కరీంనగర్, జూన్ 12 (వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ తను ఎంపీగా గెలిచిన నాలుగు సంవత్సరాల తర్వాత స్మార్ట్ సిటీ పనులు ఆయనకు గుర్తుకొచ్చాయి. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని బండి సంజయ్ స్మార్ట్ సిటీ పనుల బాట పట్టారు. స్మార్ట్ సిటీ పనులు జరుగుతున్న ఇన్ని రోజులు ఎందుకు బండి సంజయ్ ఎందుకు సందర్శించాలేదు. బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదు కరీంనగర్ లో స్మార్ట్ సిటీ పనుల వైపు వారెప్పుడు తొంగి కూడ చూడలేదు. వారు పార్లమెంట్ సభ్యుడు హెూదాలో స్మార్ట్ సిటీ పనుల విషయంలో ఎక్కడ కూడ రివ్యూలు తీసుకున్న దాఖలాలు లేవు. టవర్ సర్కిల్ వ్యాపారులు వారికి ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. వారు స్మార్ట్ సిటీ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా బండి సంజయ్ పూర్తిగా విఫలం చెందారు. అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా హెూదాలో బండి సంజయ్ ఒక్క సమావేశం కూడ నిర్వహించలేదు. ఎండిగా నగరపాలక సంస్థ కమిషనర్ మరియు అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గా వీరిద్దరు కూడ కుమ్మక్కై స్మార్ట్ సిటీ పనులను గాలికి వదిలేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా స్మార్ట్ సిటీ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా వారు నగరంలో కనీస అభివృద్ధిని కూడ చేయలేకపోయారు. ఎంపిగా నాలుగు సంవత్సరాలు కాలయాపన చేసి ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని ఓట్ల కోసం, మరియు కోట్ల కోసం మాత్రమే బండి సంజయ్ టవర్ సర్కిల్ లో స్మార్ట్ సిటీ పనులు జరుగుతున్న ఏరియాలను వారు సందర్శించారు. స్మార్ట్ సిటీ జాబితాలో కరీంనగర్ నగరాన్ని చేర్చడం కోసం అప్పుడున్న పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అదేవిధంగా మేయర్ గా నేను నగర ప్రజలందరినీ కలుపుకొని తీవ్ర ప్రయత్నం చేసి స్మార్ట్ సిటీ ని సాధించుకున్నాం. కానీ బండి సంజయ్ పార్లమెంట్ సభ్యుడిగా విజయం సాధించిన తర్వాత వారు ఒక్క రోజు కూడా స్మార్ట్ సిటీ పనుల పైన ఒకటి కూడ సమీక్ష చేయలేదు. వారు ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ పనులు చేస్తున్న పట్టించుకోలేదు. కేవలం డబ్బుల మీదనే ఆశాలు పెట్టుకొని వారు ఇచ్చే లాలూచీకి ఆశపడి బండి



సంజయ్ స్మార్ట్ సిటీ పనులను గాలికి వదిలేశారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వస్తున్న సందర్భంలో బండి సంజయ్ ని ప్రజలు ఎలాగో నమ్మరని డివిజన్ సందర్శన అని అభివృద్ధి పనులని నయా నాటకాలకు బండి సంజయ్ తెరలెపరు. రానున్న ఎన్నికలలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం బండి సంజయ్ ని ప్రజలు ఇంటికి పంపడం ఖాయమని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కరీంనగర్ లో అన్నారు. అదేవిధంగా 51 డివిజన్‌లో డ్రైనేజీ నుండి మురికి నీరు రోడ్డు పైకి రావడాన్ని పరిశీలించడం జరిగింది. స్మార్ట్ సిటీ పనులలో డ్రైనేజీల నిర్మాణం ప్రణాళిక బద్ధంగా జరగలేదని డ్రైనేజీలు కట్టకుండానే రోడ్డుల నిర్మాణం చేయడం వలన డ్రైనేజీలన్నీ కూడా పొంగి పొర్లుతున్నాయి. దానిద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ మాత్రం నాణ్యత లేకుండా స్మార్ట్ సిటీ పనులను చేపట్టి బిల్లులు దొబ్బినారని వారు అన్నారు. నగరంలో స్మార్ట్ సిటీ పనులలో ఎక్కడ కూడ నాణ్యత లేదు. ఏసీబీ అధికారులు కానీ ఇతర దర్యాప్తు సంస్థలు గాని ఈ స్మార్ట్ సిటీ పనుల మీద విచారణ జరిపించాలని కోరుతానాని రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు వారి వెంట టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకులు పెండ్యాల మహేష్, కేమసారం తిరుపతి తదితరులు ఉన్నారు.

## సినారె సేవలు, స్ఫూర్తి అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ జూన్ 12 (వాయిస్ టుడే)

డా.సి. నారాయణ రెడ్డి స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామంలోని స్మృతి వనానికి నివాళులు అర్పించారు. ఎన్నో అవార్డులు, ఉన్నత శిఖరాలు అధిరోహించిన డా. సి. నారాయణ రెడ్డి మొదటి నుండి వారిలో ఎలాంటి మార్పు లేదని ఒక్క మాటలో చెప్పాలంటే తాను ప్రజల మనిషి, చెన్నమనేని రాజేశ్వర్ రావు, డా. సి. నారాయణ రెడ్డి మంచి సన్నిహితులు ఆ కారణంగా పలు సార్లు కలిసే మహాభాగ్యం నాకు కలిగిందని అన్నారు.1969 ల ఘంటసాల సభ లో పాల్గొన్నానని అప్పుడు చెప్పిన కవిత్వం లలిత కళలకు వెన్నెలవాడ వేములవాడ అనే మాటా నాకు బాగా గుర్తుంధని అన్నారు. దానికి అనుగుణంగా సంస్కృత, వేద, సంగీతం, నాట్య పాటశాలలు రానున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు పెద్దపీట వేస్తుందన్నారు. పట్టణంలో ఉన్న సినారె భవనం శిథిలావస్థకు చేరడంతో, ఆ భవనాన్ని తీసేసి, రూ .10 కోట్లతో సినారె ఆడిటోరియంను



సర్వాంగ సుందరంగా ఆధునిక హంగులతో విశాలంగా కొత్తగా నిర్మించబోతున్నామని తెలిపారు. సినారే తెలుగు ప్రాంతానికి ముద్దు బిడ్డ అని, తెలుగు ప్రజలందరికి వారంటే ఎనలేని గౌరవం, అభిమానమని ఈ ప్రాంతం, వారి సేవలు, స్ఫూర్తి ముందు తరాలకు అందచేద్దామన్నారు.

కుటుంబ సభ్యులు గంగ , సమీప ఇతర కుటుంబ సభ్యులు, రచయిత మరియు కవి నలిమేల భాస్కర్, శాతవాహన విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ కంతశాల మల్లేశం, సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి జె. చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆవునూరి శంకరయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాసరావు, ఇప్పపూల అజయ్, పట్టణ అధ్యకులు పుల్కం రాజు, మండల అధ్యక్షులు గోస్కుల రవి, సర్పంచ్ జింకె విజయ-శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నర్థులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ జూన్ 12 (వాయిస్ టుడే): దాతల సహకారంతో గత 759 రోజులుగా అన్నదాన, సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సోమవారం రోజున రాజన్న ఆలయ చెక్ పోస్టు వద్ద ఉన్న అన్నార్థులకు, యాచకులకు, పేదలకు దాదాపు 150 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్న దానానికి విరాళాలు అందించి ట్రస్టు ద్వారా చేసే నిత్యాన్నదాన కార్యక్రమానికి మీవంతు సహకారంఅందించాలని, అన్నదానానికి సహకారం అందిస్తున్న, అందించిన దాతలకు వేములవాడ రాజన్న ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సేవాకార్యక్రమాల్లో పాల్గొనాలి అనుకునే వారు స్వచ్ఛందంగా విచ్చేసి తమ సేవలను అందించాలని ట్రస్టు నిర్వాహకులు కోరారు. అన్నదాన కార్యక్రమంలో వాలంటీర్లుగా సేవలు అందించిన ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, మహమ్మద్ అబ్దుల్ రఫిక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, మధు రఘునందన్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, జూన్ 12 (వాయిస్ టుడే): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. ముందుగా పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు. అర్చక స్వాములు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో గంటల తరబడి క్యూలైన్ లో భక్తులు వేచి చూశారు.



## చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

చేవెళ్ల, జూన్ 12 (వాయిస్ టుడే): చేవెళ్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఈ ఏడాదే వాడుకలోకి తీసుకురావాలి బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు ఈసారి చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం. కాంగ్రెస్ పార్టీలో ఎవరికి టికెట్ వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలి. అసమర్థత పాలన సాగిస్తున్న ప్రభుత్వం టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెండింగ్ పనులను పూర్తిచేసి ఈ ఏడాది వాడుకలోకి తీసుకురాకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని టీపీసీసీ కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు సున్నం వసంతం డిమాండ్ చేశారు. చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని ఈ ఏడాది నుంచి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టపడి పని చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరికి టికెట్ వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. గతంలో చేవెళ్ల ప్రాంతం నుంచి ఇద్దరు జిల్లా మంత్రులుగా పనిచేసినప్పటికి రవాణా శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ పూర్తికాలేదని, విద్యాశాఖ మంత్రి హయాంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్తి జరగకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చేవెళ్ల గడ్డ కాంగ్రెస్ గడ్డ అని, రానున్న ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు, దశాబ్ది ఉత్సవాలకు రూ. 105 కోట్లు విడుదల చేసి ప్రజాధనాన్ని ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ పార్టీ నాయకులు జాల్సాలు చేసుకునేందుకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. మనం కట్టిన ట్యాక్సీ డబ్బుతో జల్సాలు చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలకు, ప్రజాప్రతినిధులు, నాయకులకు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఎనిమిదేళ్లు పూర్తి చేసుకున్న తెలంగాణ 9 ఉత్సవాలు చేయకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న దశాబ్ది ఉత్సవాలను శుద్ధి చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దశాబ్ది ఉత్సవాలు జరుపుకుందామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రేవంత్ రెడ్డి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ప్రాంతంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఉన్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు.

### అసమర్థత పాలన సాగిస్తున్న ప్రభుత్వం: సున్నపు వసంతం

తెలంగాణలో అసమర్థత పాలన జరుగుతుందని కాంగ్రెస్ పార్టీనియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం మండిపడ్డారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయని, చేవెళ్ల కాంగ్రెస్ కు సెంటిమెంట్ అని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మంత్రి, ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ఇన్నేళ్లు గడుస్తున్న పూర్తి చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. పెండింగ్లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే పూర్తి చేయించి విద్యార్థులకు విద్యనిందించాలని డిమాండ్ చేశారు. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏసీబీ కార్యాలయం, ఫైర్ స్టేషన్ కార్యాలయం పూర్తి చేసుకున్నామని, ఇన్నేళ్లు గడుస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. ప్రభుత్వం తెలంగాణలో ఏం అభివృద్ధి చేశారని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# తెలంగాణలో కవులను కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది:- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి

భువనగిరి,జూన్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణలో సాహితీ సంస్కృతి ఉందని,ప్రతి ఊరిలో కవులు,రచయితలు ఉన్నారని, వారిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికిపై ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన సాహితీ దినోత్సవ కార్యక్రమంలో జరిగింది. సాహితీవేత్తలు, పరిశోధకులు అయిన బి.ఎన్.శాస్త్రి, సుద్దాల హనుమంతు, డాక్టర్ తిరునగరి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారిని గౌరవించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాహితీ దినోత్సవ కార్యక్రమాన్ని పండుగలాగా జరుపుకుంటున్నారని,ఇలాంటి కవి సమ్మేళనంలో నేను కూడా కవితలను అర్థం చేసుకుంటున్నానని అన్నారు. తెలంగాణ భాష చాలా మంచి భాష అని,ప్రతి ఊరిలో కవులు రచయితలు,ఉన్నారని ఆమె అన్నారు. ఈరోజు తెలంగాణ పుస్తకాలలో పూర్తి సంస్కృతి, పండుగలు,సాంప్రదాయాలు కనపడుతున్నాయని,తెలంగాణ సంస్కృతిని ఇలాంటి కార్యక్రమాల ద్వారా కాపాడుకోవాలని, తెలంగాణ సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా ఇంకా గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్క కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సాధనలో కవులు, కళాకారుల పాత్ర ఎంతో అభినందనీయమని, భువనగిరి జిల్లాకు చెందిన సాహితీవేత్తలు తమ రచనలు, పాటల ద్వారా తెలంగాణను జాగృతం చేశారని, రాష్ట్ర సాధనలో ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దాశరథి పురస్కార గ్రహీత ప్రముఖ కవి,రచయిత డాక్టర్ ఆచార్య కూరెళ్ళ విఠలాచార్య మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ మొత్తం కవితాగానం వినిపిస్తున్నదని, నా తెలంగాణ కోటి రతనాల వీణ, ఈనాడు నా తెలంగాణ కోట్ల రతనాల వీణ



అన్నారు. తెలంగాణకు, తెలంగాణ సాహిత్యానికి బలం ఉందని, నా తెలంగాణలో కవులు రచయితలు ఎంతో మంది ఉన్నారని రొమ్ము విరుచుకొని చెప్పవచ్చునని వారన్నారు. నల్లగొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రాంతానికి కవి పండితుడు పోతనామాత్యుని పేరు పెట్టాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కవులు,రచయితలకు సన్మాన పత్రం, శాలువాతోపాటు రూ.లు.1116/– బహుకరణ గావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ,మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు,జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అమరేందర్ గౌడ్,జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి,జిల్లా గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వర చారి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కవులు, రచయితలు,సాహితీవేతలు, పాల్గొన్నారు.

# సుందరీకరణ పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలి

### నంది కమాన్, మూలవాగు బండ్, వెజ్ మార్కెట్‌లను చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



వేములవాడ, జూన్ 12 ( వాయిస్ టుడే): వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న నిర్మాణ, సుందరీకరణ పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి వేములవాడ మున్సిపాలిటీ అధికారులతో అభివృద్ధి పనుల ప్రారంభానికి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కోటి రూపాయలతో నంది కమాన్ జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్నామని తెలిపారు. ప్లాజా ఏర్పాటు చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. 1 కోటి 98 లక్షల రూపాయలతో బ్రిడ్జి నుండి వైకుంఠధామం వైపు 330 మీటర్ల మేర నిర్మిస్తున్న మూలవాగు బండ్ నిర్మాణం, సుందరీకరణ పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. 31 లక్షల 60 వేల రూపాయలతో నిర్మిస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ పనుల పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. ప్లాంట్ ట్రయల్ కూడా పూర్తయిందని, ప్రారంభానికి సిద్ధంగా ఉందని మున్సిపల్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. 2 కోట్ల 91 లక్షల రూపాయలతో నిర్మించిన వెజ్ మార్కెట్ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అన్నారు.

2 కోట్ల 37 లక్షల రూపాయలతో కోరుట్ల బస్టాండ్ నుండి మల్లారం జంక్షన్ వరకు, కోరుట్ల బస్టాండ్ నుండి భీమేశ్వర గార్డెన్స్ వరకు చేపడుతున్న ఫుట్ పాత్ పనుల పురోగతిపై ఆరా తీసిన కలెక్టర్ ఈ నెలాఖరు కల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బద్దిపోచమ్మ, మినీ ట్యాంక్ బండ్, శివార్చన స్టేజీ శంఖుస్థాపన కోసం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, డీఈ తిరుపతి, ఏఈ నరసింహ, నర్మద, తదితరులు ఉన్నారు.

# తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

### రైతును ఎస్.ఐ కొట్టినాడని వాట్సాప్ మెసేజ్‌లో తప్పుడు ప్రచారం

### సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

### సిరిసిల్ల ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రచారి



రాజన్న సిరిసిల్ల, జూన్ 12 ( వాయిస్ టుడే): ముస్తాబాద్ మండలంలోని సేవలాల్ తండా గ్రామానికి చెందిన ధరంసోత్ రవి కుటుంబ సభ్యులకు, ధరంసోత్ బాలరాజ్ కుటుంబ సభ్యులకు మధ్య గొడవ జరుగగా, అట్టి గోడవ గురుంచి పోలీస్ స్టేషన్ లో ఎలాంటి పిర్యాదు ఇవ్వకుండా ధరంసోత్ రవి అతని కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రోజున ముస్తాబాద్ లోని తెలుగు తల్లి విగ్రహం వద్ద రోడ్డుపై కూర్చుని పురుగుల మందు తాగి ఆత్మహత్య నికి ప్రయత్నించగా ఇట్టి విషయం తెలుసుకొన్న ముస్తాబాద్ ఎస్.ఐ తన సిబ్బందితో వెంటనే అక్కడికి చేరుకొని ఎలాగైన రవిని కాపాడాలనే ఉద్దేశ్యంతో తన చేతిలో ఉన్న మందు డబ్బా గుంజుకున్నాడే కాని అతనిపై చేయి చేసుకోలేదు. కాని కొందరు వ్యక్తులు ఇట్టి విషయాన్ని చెడుగా చూపిస్తూ పోలీసులు దాడి చేసినారని కొట్టి లాక్కెల్లినారని నిజా నిజాలు తెలుసుకోకుండా పోలీస్ లు తప్పు చేసినట్లుగా వక్రీకరిస్తూ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేసిన ఎదునూరి భాను, గజ్జెల రాజు, రంజాని నరేష్, పెద్దాని మహేందర్ లపై కేసు నమోదు చేశామని డిఎస్పీ తెలిపారు.సోషల్ మీడియాలో నిజ నిజాలు తెలుసుకోకుండా శాంతి భద్రతలు కాపాడే పోలీసుల పట్ల తప్పుడు వార్తలను ప్రచారం చేసినట్లైతే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే జిల్లా

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 14 ఫిర్యాదులు స్వీకరణబీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, జూన్ 12 (వాయిస్ టుడే): బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 14 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలు అందిస్తున్నామని,ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# భువనగిరి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తా

### భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి

భువనగిరి,జూన్ 12 వాయిస్ టుడే ప్రతినిధి:– భువనగిరి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమాన్ని రాచకొండ పోలీస్ కమిషనరేట్ భువనగిరి ఆధ్వర్యంలో భువనగిరి కోట ట్రెక్కింగ్ ను ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి, రాచకొండ జాయింట్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు తెలంగాణ రన్ కార్యక్రమాన్ని రాచకొండ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలంగాణలో ఏకశిల పర్వతమైన భువనగిరి కోటను ట్రెక్కింగ్ చేస్తూ 200 మీటర్ల జాతీయ జెండాను సుమారు 300 మందితో రాణి మహల్ వద్ద జాతీయ జెండాను ముఖ్యఅతిథి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఎగురవేశారు.పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు,యువకులు,ప్రజలు అందరూ కలిసి 200 మీటర్ల జాతీయ జెండాను కోట చుట్టూ ప్రదర్శిస్తూ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం తెలంగాణ రన్ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమంలో నేను స్వయంగా మొదటిసారి భువనగిరి కోటను ట్రెక్కింగ్ చేసి జెండా ఎగరవేయడం గొప్ప అనుభూతిని కలిగించిందని, భువనగిరి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ భువనగిరి జోన్, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి కోటపైన 200 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ కోటపైన జాతీయ జెండా ఎగరవేయడం అనేది గొప్ప విషయమని,తెలంగాణ రాష్ట్రంలో ఏకశిలా



పర్వతంగా ఉన్నటువంటి భువనగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రాచకొండ కమిషనరేట్ జాయింట్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తూ భువనగిరి కోట పైన 200 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ భువనగిరి ఖిల్లా పైన జాతీయ జెండాను యువకులు, క్రీడాకారులు, ప్రజలతో కలిసి ఎగరవేయడం అనేది చాలా సంతోషకరమైన విషయమని, ఫ్రెండ్లీ పోలీసులు ప్రజలకు దగ్గర చేస్తూ శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ రాష్ట్రం ముందుంటుందని అన్నారు.

### అనంతరం తెలంగాణ రన్

కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ధనాంజనేయులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# 25 మంది ఎస్.టి. విద్యార్థులకు శ్రీవిద్యానికేతన్లో ప్రవేశం

### జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి

భువనగిరి,జూన్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి):– గిరిజన సంక్షేమ పథకం బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ఫీజు రీఅంబర్స్మెంట్ కింద 25 మంది ఎస్.టి. విద్యార్థులకు యాదగిరిగుట్ట లోని శ్రీవిద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో లాటరీ పద్ధతిలో ప్రవేశం కల్పించడం జరిగిందని జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. సోమవారం నాడు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరిగింది.

మూడవ తరగతిలో 13 సీట్లు, ఐదవ తరగతిలో 6 సీట్లు,8వ తరగతిలో6 సీట్లు, మొత్తం 25 సీట్ల కోసం లాటరీ నిర్వహించబడింది. ఇందుకోసం మొత్తం 30 దరఖాస్తులు రావడం జరిగింది. ఈ పథకం కింద పదవ తరగతి వరకు ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యంతో పాటు హాస్టల్, భోజన వసతి కల్పించడం జరుగుతుంది.ఈ పథకం కింద ఇప్పటికే 76 మంది గిరిజన విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో ప్రవేశం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి నాగిరెడ్డి,సంక్షేమ శాఖ అధికారులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 3 కె రన్‌లో పాల్గొన్న యువత

అశ్వాపురం, జూన్ 12:(వాయిస్ టుడే న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మణుగూరు హనుమాన్ టెంపుల్ వద్ద నుంచి పూల మార్కెట్ చౌరస్తా వరకు 3కె రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్వాపురం మండలం నుంచి భారీ సంఖ్యలో యువత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ చెన్నూరి శ్రీనివాసరావు, ఎస్సై సురేష్ , అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం గ్రామశాఖ అధ్యక్షులు జూపెల్లి కిరణ్, గ్రామ ప్రజలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా రాపోలు పృథ్వి

రఘునాథపల్లి, జూన్ 12, (వాయిస్ టుడే): జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీగా నియామకమైన రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన రాపోలు పృథ్విని టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య సోమవారం సన్మానించారు. ఈ సందర్బంగా దొమ్మాటి సాంబయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా ఇంచార్జీ భాద్యతలు తీసుకున్న రాపోలు పృథ్వి మరిన్ని పదవులు పొందాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాపోలు రామ్మూర్తి ,అయిత జయరాములు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం పాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కడారి చిన్న నాగేష్, ఓరుగంటి మనోహర్, కారంపూడి వెంకటనర్సు, బుమడ్ల సుధాకర్, పసుల జార్జి, కేమిడీ బుచ్చయ్య, కేమిడీ వీరస్వామి, బుసారీ లక్ష్మణ్, కొన్నే మల్లయ్య, కండ్లకొల్ల కిషన్, చిలుపురం సాయికృష్ణ, బాస్కుకుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతనికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలి: డాక్టర్ కృష్ణ

రఘునాథపల్లి, జూన్ 12, (వాయిస్ టుడే): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలనీ ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ డాక్టర్ బొల్లపల్లి కృష్ణ పిలుపునిచ్చారు. రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఆయన పర్యటించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో కార్యకర్తలను ఉత్సహ పరుస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయలని, పార్టీ కార్యాలయంకు సంబంధించిన భూమిని డాక్టర్ కృష్ణ పరిశీలించారు.

ఈకార్యక్రమంలో కంసాని మధుసూదన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కొన్నే మల్లయ్య, ముసిపట్ల నగేష్ గ్రామ కార్యదర్శి, ముసుపట్ల ప్రవీణ్ ఎస్సీ సెల్, కలకొల్ల కీషన్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్, సీహెచ్ సాయి, ఎం మల్లికార్జున్, కే రాజు, బి. కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో గడిచిన 9 ఏండ్లలో సంక్షేమ రంగంలో అద్భుతమైన ఫలితాలు

## - సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 12,23)వాయిస్ టుడే: గడిచిన 9 ఏండ్లలో అన్ని రంగాలను అభివృద్ధి చేసుకుని దేశంలో గర్వించదగ్గ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిన సందర్భంగా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల ఏర్పాటు చేపట్టిందని సుపరిపాలన తో ప్రజల్లో సంతోషం నెలకొందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జగిత్యాలజిల్లా ధర్మపురి పట్టణంలో సోమవారం నంది చౌక్ వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్ కార్యక్రమం నిర్వహించారు .మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో గడిచిన 9 ఏండ్లలో ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించి దేశం లో ఏ రాష్ట్రం లో లేని విదంగా నిలిచిందన్నారు.ఒక్కో ఇంటికి నాలుగు రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొంది ప్రజలు ఎంతో సంతృప్తి గా ఉన్నారని, వారి ఆనందంలో పాలు పంచుకోవడం కోసం ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల ఏర్పాటు చేపట్టిందని తెలిపారు. ఇక తెలంగాణ రన్ ద్వారా అందరూ ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ మంద మకరందన్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,డీఎస్పీ ప్రకాష్, సీఐ కోటేశ్వర్, ఎస్సైకిరణ్కుమార్ ,ప్రజాప్రతినిధులు యువకులు, విద్యార్థులు, వాకర్స్అసోసియేషన్ సభ్యులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## నేత్రదాత.. స్ఫూర్తిప్రదాత..!

### సంస్మరణ సభలో ఘన నివాళులు

### నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం

### కుటుంబ సభ్యులను కొనియాడిన సదాశయ ప్రతినిధులు

పెద్దపల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఎల్కలపల్లిగేట్ లో నివాసం ఉండే కన్నూరి పెద్దరాజయ్య(80) అనే వృద్ధుడు ఇటీవల మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఈ సందర్భంగా నేత్రదాత సంస్మరణ సభను, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు వాసు, బూర్ల శ్రీనివాస్ మాట్లాడారు. తను మరణించినా మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత, అందరికీ స్ఫూర్తిప్రధాత అని కొనియాడారు. సమాజ హితం కోసం తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చిన నేత్రదాత కుమారుడు శంకర్, కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రతీ ఒక్కరూ అపోహలు వీడి నేత్ర, అవయవ, శరీర దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నేత్రదాత కుటుంబానికి సదాశయ అభినందన పత్రాన్ని పాస్టర్ నిరీక్షన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేశ్, డప్పు శంకర్, సత్యం తోపాటు సిస్టర్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

## లఘు చిత్రాల నిర్మాణం శుభపరిణమం

### రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపెల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్): గోదావరిఖనికి చెందిన కొమ్మ కుమార్ యాదవ్ నిర్మాత, నటుడిగా నిర్మించిన ' సీతా సమేత రామ' షార్ట్ ఫిల్మ్ ను ఆదివారం రాత్రి గోదావరిఖని స్నేహసాహితి గ్రంథాలయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ యూట్యూబ్ ఛానెల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రాంతంలో చిన్న సినిమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో సందేశాత్మక లఘు చిత్రాల వైపు ఇక్కడి యువత, కళాకారులు అడుగులు వేయడం శుభ పరిణామమన్నారు. మంచి పనికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇక్కడి కళాకారులకు అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో కొమ్మ కుమార్ యాదవ్ నిర్మాతగా షార్ట్ ఫిల్మ్ నిర్మాణం చేసి ఈ ప్రాంత నటీనటులకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసు రామ్మూర్తి, జేవీ రాజు, పిఎస్ అమరేందర్, కళాకారులు దామెర శంకర్, అశోక్ వేముల, కొమ్మ కుమార్ యాదవ్, కొల్లూరి ప్రసాద్, మేకల శ్రీకాంత్ యాదవ్, సీతామాలక్ష్మి, జక్కిని శ్రీలత, దేవి లక్ష్మీనర్సయ్య, అందె సదానందం, రాజేష్ శర్మ, మహంకాళి రమేష్, మూల శంకర్, గ్రంథాలయం నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 2K రన్!

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్): ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంథని, రామగుండం, మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజక వర్గ లలో నిర్వహించిన తెలంగాణ 2k రన్లో కలెక్టర్ లు, పోలీస్ అధికారులు, ఎమ్మెల్యే లు మరియు అందరి భాగస్వామ్యంతో వయస్సుతో నిమిత్తం లేకుండా పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొని స్ఫూర్తిని చాటుకున్నారని అన్నారు.





## మేజిక్ ఏసియాలో మెజీషియన్లు..!

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్) : సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో ఈనెల 10,11 తేదీలలో రెండు రోజులపాటు ఘనంగా జరిగిన 'ఛూ మంతర్ మేజిక్ ఏసియా-2023'లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు మెజీషియన్లు పాల్గొని సందడి చేశారు. గోదావరిఖని నుండి మేజిక్ హరి, కరీంనగర్ నుండి మల్లేశం, యతిరాజ్, గుర్రం శ్రీనివాస్, ధీకొండ సత్యం, వివేకానంద ఈ మేజిక్ ఫెస్టివల్ కు హాజరు కాగా, ఇంద్రజాల రంగంలో విశిష్ట సేవలందిస్తున్నందుకు గాను నిర్వాహకులు సామల వేణు, పలువురు సీనియర్ మెజీషియన్లు రఘు బాబు, బిఎస్ రెడ్డి, అలీ, ప్రదీప్ రంగ్రేజ్, శ్యామ్, అల్తాఫ్ అలీ తదితరులు వారిని అభినందించి మెడల్స్, మెమెంటోలు అందజేశారు. ఈ ఇంద్రజాల సదస్సుకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల నుండే గాక మాల్దీవ్స్ నుండి మహమ్మద్ షరీఫ్, కొరియా నుండి ఎడ్విన్ రేస్ ఫిలిప్పీన్స్ నుండి బోగ్జ్ అక్నల్, శ్రీలంక నుండి మిస్టర్ మేజిక్ తదితరులు హాజరు కావడం సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు విక్రయించాలి

### నవాబుపేటలో హార్డ్ వేర్ షాపును ప్రారంభించిన కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి...



చిగురుమామిడి (వాయిస్ టుడే): వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను విక్రయించాలని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటు చేసిన శ్రీ వర్షిత హార్డ్ వేర్,సానిటరీ,ఎలక్ట్రికల్,సిమెంట్ షాపును కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏవైనా వస్తువులు కావాలంటే దాదాపు 10కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని గ్రామంలో దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని సమయం వృధా కాదని చెప్పారు.వినియోగదారులు దుకాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇంటి నిర్మాణ సామాగ్రి, ప్లంబింగ్ ఐటమ్స్, ట్రాక్టర్ల పనిముట్లు, బైండింగ్ వైర్,తట్టలు, పారలు,జాలి,గాజులు, సిమెంట్ దర్వాజలు, కిటికీలను సరసమైన ధరలకు విక్రయిస్తామని నిర్వాకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గ్రామంలో దుకాణాన్ని ఏర్పాటు చేసిన శ్రీనివాస్ పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎలగందుల రాజయ్య,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,మాజీసర్పంచ్ చెప్పాలా వేణు, గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని మల్లేశం,వార్డు మెంబర్ మాడ శ్రీనివాస్, గ్రామస్తులు గుళ్ళ కిష్టయ్య,పిల్లి తిరుపతి,హనుమడ్ల సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి బర్గెల వెంకటేశం,కంది వేణు, గూళ్ల రాజు, బోయిని ప్రశాంత్,కంది వేణు, బుర్ర అశోక్,గుల్ల రాజు, దామ శ్రీనివాస్,గుల్ల సాయి కృష్ణ, ఎన్నం సతీష్,బత్తిని సురేందర్, దుర్గం వెంకటేశం, బత్తిని రాజయ్య, నాంపల్లి మల్లేశం, నూనె సదానందం పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో ఘనపూర్‌లో ప్రారంభమైన నూతనంగా దుర్గమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన

మెదక్ తూప్రాన్ (వాయిస్ టుడే): మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఘనపూర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు వేద పండితుల సమక్షంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు ప్రముఖుల పర్యవేక్షణలో వేద పండితులచే గొప్ప ముహూర్తమున ప్రారంభించారు. ఘనపూర్ గ్రామంలో దుర్గమ్మ దేవాలయ ఉత్సవాల సందర్భంగా సందడిగా మారింది. వేద బ్రాహ్మణోత్తములచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ, కుంకుమార్చన, అఖండ దీప స్థాపన వాస్తు , నవగ్రహ పూజ, సర్వతోభద్ర యోగిని క్షేత్రపాల స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, గౌరీ రుద్ర ఆహ్వానం, జలాధి వాసం తీర్థ ప్రసాద వితరణ పుణ్యవచనాలచే ఎంతో భక్తి శ్రద్ధలతో దుర్గమ్మకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం మూడు రోజుల వరకు కొనసాగుతుందని ఆలయ పూజారి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైనం వెంకటేష్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, మున్నూరు కాపు సంఘం నాయకులు, గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## తూప్రాన్ పోలీసుల ఆధ్వర్యంలో 2 కే రన్ హాజరైన ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు

మెదక్ తూప్రాన్ (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇవాళ పోలీసుల ఆద్వర్యంలో మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ కేంద్రంలో కేంద్రంలో ఏర్పాటు చేసిన 2 కే రన్ ను స్థానిక డిఎస్పీ యాదగిరి రెడ్డి, గడ ముత్యంరెడ్డి , ఆర్డీవో శ్యాంప్రకాష్ లు ప్రారంబించారు . తూప్రాన్ ఎస్ఐ ఏర్పాటు చేసిన 2k రన్ లో యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బిఆరెఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. డీజే పాటలతో రన్నర్లకు ఉత్తేజం ఉత్సాహం నింపాయి. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా సభను ఉద్దేశి స్థానిక డిఎస్పీ యాదగిరి రెడ్డి,సిఐ శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్,గడ ముత్యం రెడ్డి మాట్లాడుతూ మన దైనంది నా జీవితంలో మనం ఆరోగ్యంగా ఆయుష్ గా ఉండాలంటే నడవడం రన్నింగ్ లో పాల్గొంటూ కొన్ని హెల్త్ కార్యక్రమాలపై శ్రద్ధ పెట్టి నట్లయితే టెన్షన్స్ లాంటివి తగ్గి ఆరోగ్యంగా ఉంటామని మన గౌరవ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రణాళికలో పెట్టినారు అన్నారు గతంలో చూసుకుంటే సైకిల్ ఉండే ప్రస్తుతం ఇప్పుడు మోటార్రు బైకులు స్కూటర్లు కార్లు ఇలాంటివి అయి ఆరోగ్యంపై శ్రద్ధలు తగ్గి నాయి అని అన్నారు కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బోలంపల్లి బాబుల్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, కమ్మరి శ్రీదర్, దాబా కాశిరెడ్డి, కుమ్మరి రమేష్, బురాన్ భాయ్, దామోదర్ రెడ్డి, మన్నె శ్రీనివాస్, శ్రీనివాస్, అంజి ఆర్డీవో శ్యాంప్రకాష్ , తూప్రాన్ సిఐ శ్రీధర్ స్థానిక ఎస్సై సురేష్ కుమార్, సందీప్ రెడ్డి, వివిధ పోలీస్ స్టేషన్లో నుండి నుండి వచ్చిన ఎస్ఐలు, సిబ్బంది, అధికారులు , మున్సిపాలిటీ కౌన్సిలర్ లు , కమీషనర్ మోహన్, విద్యార్థి , విద్యార్థులు, ప్రజాప్రతినిధులు యువకులు భారీగా పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్

అశ్వాపురం, జూన్ 12:(వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పసుల రాములు ఇల్లు పూర్తిగా కాలిపోయింది. దీంతో సోమవారం మొండికుంట గ్రామ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ కాసర బాధ శ్రీనివాస్ అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రూ. 5000 అందజేశారు. వారికి ఎటువంటి సహాయమైనా అందించడానికి మా కృషి తప్పనిసరి ఉంటుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, పాడి మన్మధ రెడ్డి, కందల ఈశ్వర్, పాడి వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన గౌరవ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

వడాయిగూడెం (వాయిస్ టుడే :12 జూన్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దాల ఉత్సవాల్లో భాగంగా ఈనెల 18 వ, తేదీన సాయంత్రం 6.00 గంటలకు వడాయిగూడెం కమాన్ నుండి డప్పుల చప్పుళ్లు, బ్యాండ్ మేళాలతో ఊరేగింపు. అనంతరం SDF 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం. అక్కడే వడాయిగూడెం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ ఇంటివద్ద ఎమ్మెల్యే మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులకు టీ బ్రేకు ఉంటుంది. అనంతరం ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ పనులకు శంకుస్థాపన. వడాయిగూడెం చెరువు కట్ట అభివృద్ధి పనులకు శంకుస్థాపన. అలాగే గ్రామంలో మిగిలిపోయిన CC Road నిర్మాణ పనులు ప్రారంభం. శ్మశానవాటికలో పరమ శివుని విగ్రహం, గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ఎమ్మెల్యే గారి చేతులమీదుగా ప్రారంభం. అనంతరం సాయంత్రం 7.00 గంటలకు గ్రామ బొడ్రాయి సెంటర్‌లో సభ ఏర్పాటు. తదుపరి గ్రామ ప్రజలందరికీ అక్కడే భోజనాలు ఏర్పాటు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం 13 జూన్ 2023

# ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అనాలోచిత విధానాల మూలంగా నిజమైన పేద డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు అన్యాయం

**డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు జరిగిన అవకతవకలపై విచారణలి జరిపించాలి .**

**వ్యవసాయకార్మికసంఘం జిల్లాకార్యదర్శి మట్టిపల్లి సైదులు పై దాడి చేసిన మోతే ఎస్సై మహేష్ ను వెంటనే సస్పెండ్ చేయాలి.**

**అర్హత లేనివారికి కేటాయించిన ఇండ్లను రద్దు చేయాలి**

**పేదలకుడబల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చేంతవరకు అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తాం......**

**పేదల రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన సంఘీభావం ప్రకటించి సంపూర్ణ మద్దతు తెలిపిన సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి**




కోదాడ/మోతే: : జూన్12( వాయిస్ టుడే ) అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు దక్కేంతవరకు అలుపెరుగని పోరాటాలకు పేదలు సిద్ధం కావాలని వారికి సిపిఎం పార్టీ అన్నివేళలా అండదండలు ఇస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మోతే మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలను పూలమాల వేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతే మండలం రావి పహాడ్ ,అప్పన్నగూడెం, వి బాలాపురం, నాగయ్య గూడెం, మోతే గ్రామాలలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళను పేదలకు ఇవ్వకుండా వ్యవసాయ భూములు ,ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఉద్యోగాలు ఉన్న వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులుగా గుర్తించాలని ఆరోపించారు. రేషన్ కార్డు లేని వారిని కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల గుర్తించడం సిగ్గుచేటు అన్నారు. ఆయా గ్రామాలలో అర్హులైన పేదలు ఉంటే వారికి కాకుండా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఒక్కొక్క లబ్ధిదారుడి నుండి ఏడు వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు తీసుకున్నారని అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలు జరుగుతుంటే వీటిని అడ్డుకోవాల్సిన స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పేదల మీద ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కు ఏ మాత్రం ప్రేమ ఉన్న వెంటనే అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని కోరారు. పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కావాలని పోరాటం చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టి పెల్లి సైదులు పై దాడి చేసిన మోతే ఎస్సై మహేష్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పన్నగూడెం గ్రామంలో అక్రమంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకొని నివాసం ఉంటున్న బిఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. అధికారులు పేదల వైపు ఉండాలి కానీ అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గి పేదలకు అన్యాయం చేయడం సమంజసం కాదన్నారు. పేదలు ఐక్యంగా ఉండి అలుపెరుగని పోరాటాలు చేస్తే తప్పక డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు దక్కడం ఖాయమన్నారు. పేదలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తక్షణ మే జోక్యం చేసుకొని అర్హులైన పేదలకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, బుర్రి శ్రీరాములు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి ,మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, బానోతు లచ్చిరాం, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగు మధు చేగువేరా, ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు ములుకూరి మణెమ్మ,

బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సోమ గాని జానకి రాములు ,గోపగాని రాములు, బండారు ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బోరాజు ఎల్లయ్య ,సంద్ర మధు ,వీరమల్ల వెంకట్ కంచం లక్ష్మి, పేరుమల్ల నాగమణి , పొడపంగి దుర్గమ్మ, ఏపూరి అనూష, కల్లేపల్లి సుగుణమ్మ, ఇట్టమల్ల మాణిక్యమ్మ, పులిగుజ్జు ఉప్పమ్మ, తురక విజయ తదితరులు పాల్గొన్నారు.



## చీఫ్ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు

హనుమ కొండ (వాయిస్ టుడే): హనుమకొండలోని హరిత హొటల్లో ఈరోజు మున్నూరు కాపు జర్నలిస్టు పోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలుసుకోనీ మున్నూరు కాపు జర్నలిస్టు డైరీని అందించి మున్నూరు కాపు జర్నలిస్టుల సమస్యలను చర్చించడం జరిగింది వినయ్ భాస్కర్ జర్నలిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలకైన తాను ముందు ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ , జిల్లా ఫోరమ్ జనరల్ సెక్రటరీ తోట తిరుమల్, కత్తెర శాల వేణుమాధవ్, నాయిని కోటేశ్వర్, కత్తెర శాల రామకృష్ణ, సత్య కుమార్ జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది




## విజ్ఞాన్ పాఠశాలలో విద్యార్థుల సంబరాలు

రాజన్న సిరిసిల్ల (వాయిస్ టుడే): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సంబరాలు జరుపుకున్నారు. నర్సరీ చదువుతున్న విద్యార్థులతో కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్ పాఠశాల ప్రారంభం దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేయించి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో, నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ గత సంవత్సరం వంద శాతం పదవ తరగతి విద్యార్థులు మంచి జిపిఏతో ఉత్తీర్ణులు అవడం జరిగిందన్నారు. పాఠశాలకు ముగ్గురు 10 జిపిఏ సాధించి జిల్లా వ్యాప్తంగా పాఠశాలకు మంచి పేరును తీసుకురావడం జరిగిందన్నారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో, ఇష్టంతో బాగా చదువుకుని తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆశయాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్, శిల్ప, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ద

## పద్మశాలి సంఘం సూర్యపేట జిల్లా కన్వీనర్‌గా బొడ్డు గోవిందరావు



హుజూర్నగర్ జూన్ 12 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ గా హుజుర్నగర్ ప్రాంతానికి చెందిన బొడ్డు గోవిందరావు ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి కామార్తపు మురళి ఉత్తర్వులు జారీచేయడం జరిగింది.

ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ పద్మశాలీల సంక్షేమం కొరకు, హక్కుల పరిరక్షణ కొరకు నిరంతరం అంకితభావంతో పనిచేస్తానని నిత్యం పద్మశాలి వర్గాల సమస్యల పరిస్కారం కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. వీరి నియామకం పట్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనిగల శ్రీనివాస్ మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్ పట్టణ బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గూడ దీప బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుమ్మడవెల్లి అనిత బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు చేపూరి నరసింహ చారి కోళ్లపాటి వెంకటేశ్వర్లు మేకల వెంకటేశ్వర్లు కొట్టు శేఖర్ తదితరులు హర్షం చేశారు.

## అమీన్పూర్ మున్సిపల్ ప్రగతికి కృషి

**సొంత నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



అమీన్పూర్: అమీన్పూర్ మున్సిపాలిటీ ప్రగతికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 19 వార్డు లింగమయ్య కాలనీలో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. 250కి పైగా కాలనీలలో అతిపెద్ద మున్సిపాలిటీగా ఉన్న అమీన్పూర్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధానంగా ప్రతి ఇంటికి మంచినీరు అందించాలన్న సమన్నత లక్ష్యంతో మూడు భారీ రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని, పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి

**ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తా... యువత అన్ని రంగాల్లో రాణించాలి: శాసనసభ్యులు శానపూడి సైదిరెడ్డి**

హుజూర్ నగర్ జూన్ 12 (వాయిస్ టుడే) రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల్లో పరుగులు పెడుతుందని హుజూర్ నగర్ శాసనసభ్యులు శానపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2k రన్ ప్రారంభించిన అనంతరం ఇందిరా చౌక్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం కాలంతో పోటీపడి పనిచేస్తుందని అన్నారు. ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని తెలిపారు. తాను శాసనసభ్యులుగా ఎన్నికైన మూడు సంవత్సరాల్లోనే 30 సంవత్సరాల జరిగే అభివృద్ధిని చేసి చూపించానని అన్నారు. . 3500 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు .మరో మూడు మాసాలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని తెలిపారు .అంకితభావంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 2కే రన్ మాదిరిగా అభివృద్ధి పరుగులు పెడుతున్నట్టు తెలిపారు . ఈ ప్రాంత వ్యక్తిగా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని చూస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో హుజూర్ నగర్ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో రైతులకు రైతుబంధు పేదలకు దళిత బంధు షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి అనేక రకాల పథకాలను అమలు చేస్తూ పేదలను ఆదుకుంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సైదిరెడ్డి ఎంపీపీ శ్రీనివాస్ చైర్మన్ అర్చన రవి జిల్లా అధికారి యాదయ్య సిఐ రామలింగారెడ్డి ఎస్సై వెంకట్ రెడ్డి ఎంపీపీ పార్వతీ కొండ నాయక్ పో రెడ్డి శ్రీలత రెడ్డి పద్మ జక్కుల నాగేశ్వరరావు ఓరుగంటి నాగేశ్వరరావు సైదులు కొండా నాయక్ అమర్నాథ్ రెడ్డి అమర్ గుండా పని కుమారి పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు



హుజూర్నగర్ జూన్ 12 (వాయిస్ టుడే): హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు హుజుర్నగర్ మండలం లోని వేపాల సింగారం గ్రామములో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్టా పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిఅనంతరం అన్న ప్రసాదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తమ స్వహస్తాలతో అన్నప్రసాదాన్ని వడ్డించడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నం శిరీష కొండారెడ్డి ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామ పెద్దలు మరియు భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## షార్ట్ సర్క్యూట్‌తో గాలి మిషన్ షాపు దగ్ధం

మునగాల జూన్ 12(వాయిస్ టుడే): మునగాల మండలం పరిధిలోని రేపాల గ్రామంలో గ్రామానికి చెందిన సోమపంగు నాగరాజుకు చెందిన గాలి మిషన్ షాపు సోమవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది.ఉదయం వీచిన గాలితో షార్ట్ సర్క్యూట్ కావడంతో షాపు దగ్గర ఎవరూ లేని సమయంలో మంటలు అంటుకోడంతో గుడిసె పూర్తిగా కాలిపోయింది.దీనితో స్థానికులు మంటలను ఆర్పేయడంతో పక్కనే ఉన్న వరి గడ్డి వాములకు మంటలు అనుకోకుండా కాపాడ గలిగారు.కానీ,మంటల్లో షాపులోని గాలి మిషన్,వెల్డింగ్ మిషన్ ఇతర సామగ్రి కాలిపోయి సుమారు 50 వేల నష్టం వాటిల్లిందని షాపు యజమాని నాగరాజు తెలిపారు.

# వికలాంగుల ఆత్మబంధువు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



మునగాల జూన్ 12(వాయిస్ టుడే): మునగాల మండలం పరిధిలోని రేపాల గ్రామంలో సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి పిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో వికలాంగుల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాట్లాడుతూ 2016 రూపాయల పింఛను 5000 రూపాయలకు 3016 రూపాయల పింఛన్ 6000 రూపాయలకు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు ఉమ్మడి జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడి చేస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమే.వికలాంగుల సంఘాలను అణగదొక్కాలని ఉద్దేశంతోనే మన ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల మహాసభలో వృద్ధులు వితంతువులు మిగతా పింఛన్ల గురించి మాట్లాడకుండా వికలాంగుల పింఛన్ ను 3016 నుండి వెయ్యి రూపాయలు పెంచుతూ 4116 రూపాయలు అని ప్రకటించారు.6000 రూపాయల పింఛను ఇవ్వకుండా అడ్డుపడి 4016 రూపాయల ఇవ్వాలని ఉద్దేశంతో ప్రకటన చేయడం జరిగింది.మిగతా అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆసరా పింఛన్లు అన్నిటిని పెంచడానికి వారు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. కెసిఆర్ వికలాంగులపై ప్రేమ ఉంటే తొమ్మిది సంవత్సరాల నుండి వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసేనారు వికలాంగుల సంక్షేమ శాఖను సపరేట్ చేయాలని అనేక ఉద్యమాలు చేయడం జరిగింది 2022 డిసెంబర్ 3 అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నిండు అసెంబ్లీలో వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారం రోజుల్లో వికలాంగుల సంక్షేమ శాఖను వేరే చేస్తానని ప్రకటన చేశారు. ఏడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు సపరేట్ శాఖ చేయలేదు.గతంలో చేతి కర్రలు గాని సంక కర్రలు మూడు చక్రాల బండి అప్లై చేస్తే వెంటనే మంజూరు చేసేది. ఇప్పుడు ఆన్లైన్ అంటూ గత తొమ్మిది సంవత్సరాల నుండి వికలాంగులు నానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్న విషయం అందరికీ తెలిసిందే. దళిత బంధు 10 లక్షలు ఏ విధంగా ఇస్తురో వికలాంగులకు వికలాంగుల బంధు ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు నుంచి లోన్ మంజూరు చేయాలని గృహలక్ష్మి పథకం కింద అర్హులైన ప్రతి వికలాంగులకు ముందుగా మంజూరు చేయాలని పెండింగ్లో ఉన్న వికలాంగుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయాలని. వికలాంగులకు 6000 పెన్షన్ వచ్చేంతవరకు న్యాయమైన సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సీనియర్ నాయకులు తాండ్ర అప్పయ్య శాస్త్రి, పిహెచ్పిఎస్ మండల కోశాధికారి ఎర్ర వెంకటేశ్వర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు ధైర్య వెంకన్న, రావు లింగారెడ్డి మహిళా నాయకులు తుమ్మ సత్యమ్మ,చిర్ర లింగమ్మ, మోత్కూరు సావిత్రమ్మ,పొనుగోటి రమణ, పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఘనంగా తెలంగాణ రన్

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### రాష్ట్ర అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

పటాన్చెరు: నాడు స్వరాష్ట్ర సాధనలో.. నేడు బంగారు తెలంగాణ రూపకల్పనలో యువత పాత్ర కీలకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇక్రిసాట్ నుండి పటాన్చెరు మైత్రి మైదానం వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ప్రారంభించారు. అనంతరం స్వయంగా రన్ లో పాల్గొని అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో తెలంగాణ యువత మెరుగైన ప్రతిభ కనబరుస్తోందని తెలిపారు. ప్రధానంగా క్రీడలు, విద్య వైద్యం, ఉపాధి రంగాల్లో రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ సమస్య యువత పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ కు బానిస కాకుండా క్రీడల వైపు దృష్టి మళ్లించాలని విజ్ఞప్తి చేశారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యత లభించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి యువకుల కోసం 2017, 2022 సంవత్సరాలలో సొంత నిధులతో ఉచిత పోలీస్ శిక్షణ అందించడం జరిగిందని, సుమారు 500 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డీఎస్పీ భీమ్ రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సిఐలు, ఎస్సైలు, యువకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆరోగ్యంగా ఉంటేనే బంగారు తెలంగాణ సాధ్యం

### - ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్ పేట, జూన్ 12: (వాయిస్ టూ డే): ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే బంగారు తెలంగాణ సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో వ్యాయామం, ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయని, దీంతో జీవన ప్రమాణాల్లో మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. దీని వల్ల గతకొంతకాలంగా ఎంతో మంది యువకులు గుండె సంబంధిత సమస్యలతో మరణిస్తున్నారని వాపోయారు. అందువల్ల ప్రతి రోజు వ్యాయమం, యోగా, వాకింగ్లలో ఏదైనా ఒక్కటి తప్పకుండా చేయాలని సూచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇయ్యాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సారథ్యంలో నిర్వహించిన 2K రన్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా వరకు ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి 2K రన్ తెలంగాణ ఆకాంక్షలకు అద్దం పడుతోందన్నారు. తెలంగాణా కీర్తి పతాకాన్ని ఆకాశమంత ఎత్తుకి తీసుకువెళ్ళిందని చెబుతూ పాల్గొన్న వారందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, డీఎంసీ వేణుగోపాల్, యుసీడీ డైరెక్టర్ రజిత, ఏఎంహెచ్ఓ జ్యోతి, జీహెచ్ఎంసీ అధికారులు, యువత, బీఆర్ ఎస్ నాయకులు శ్రీరాములు ముదిరాజ్, మధుసూదన్, రెడ్డి మిర్యాల రవీందర్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## కేంద్ర హెూంశాఖ మాత్యులు అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చిన బిజెపి రాష్ట్ర నాయకులు టీ.నందీశ్వర్ గౌడ్



పటాన్చెరు(వాయిస్ టుడే): ఖమ్మంలోని ఈనెల 15వ తారీకు బిజెపి ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభకు గాను కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రానున్న సందర్భముగా "మధిర" నియోజకవర్గంలోని బోనకల్ మండలము మరియు ముదిగొండ మండలము బిజెపి మండల పదాధికారులు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , మధిర కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయరాజు , మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



## ప్రేమ్‌నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్ పెట్:- జూన్ 12బీ (వాయిస్ టూ డే): అంబర్పేట్ డివిజన్ ప్రేమ్‌నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా స్థానిక బస్తీ ప్రజలు మాట్లాడుతూ ఎండ తీవ్రత కు నాలా లోనుండి దుర్వాసన అధికంగా వస్తుండడంతో,నాలాలో మట్టిని తొలగించాలని కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నాలాలో పూడిక తీత పనులు వేగవంతంగా చేయాలని, రానున్న వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సిబ్బంది కి తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తి మహిళలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్ ముదిరాజ్,గోల్డ్ శ్రీను,సద్దాం,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి జాతర

న్యూస్ పటాన్చెరు(వాయిస్ టుడే): జాతర్లు, మహెూత్సవాలతో అందరూ ఒకేచోటచేరడంతో అధ్యాత్మికతే కాక బంధువులతో అహ్లాదకర వాతావరణం చోటుచేసుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు.. గుమ్మడిల మండలం కొత్తపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి జాతర మహెూత్సవానికి నీలం మధు ముదిరాజ్ హజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌కు ఘన స్వాగతం పలికారు. జాతర నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం పండుగలకు అధికారహెూదా కల్పించి కొత్తదనానికి నాంది పలికిందని దీనితో ప్రతీ గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం, జాతర మహెూత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండి మీ వెంటే ఉంటానని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మీకు ఏ కష్టం వచ్చినా కేసీఆర్ గారు, మంత్రులు కేటీఆర్ గారు, హరీష్ రావు గారి నేతృత్వంలో నేనే ముందుండి ఆదుకుంటానని ఆయన తెలిపారు. మీరంతా నావెంట ఉంటే మరింత ఉత్సాహంగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొంతపల్లి సర్పంచ్ ఆలేటి నవీనశ్రీనివాసరెడ్డి,ఆలయా చైర్మన్ జగన్మోహనరెడ్డి,మన్నే అశోక్, నరేందర్ రెడ్డి,మల్లేష్, వెంకటేష్,నవీన్,రాములు, రాజు, విష్ణు,సురేందర్,చంద్రశేఖర్, బాల రాజ్,యాదగిరి,ఆంజనేయులు, శ్రీను,నవీన్,గ్రామ పెద్దలు, ప్రజలు, NMR యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్సర హత్యకేసులో షాకింగ్ విషయాలు

హైదరాబాద్, జూన్ 12, (వాయిస్ టుడే ): అప్సర హత్య కేసులో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. అప్సరకు ఇప్పటికే పెళ్లి అయినట్లు పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. అలాగే సోషల్ మీడియాలోనూ అందుకు సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. అప్సర, చెన్నైకి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కార్తీక్ రాజాను ప్రేమ వివాహం చేసుకుందని ప్రచారం నడుస్తోంది. ఆ తర్వాత కొంత కాలానికే అతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని కూడా సమాచారం.ఆ ఆరోపణలకు ఊతమిచ్చేలా ఓ ఆడియో వైరల్‌గా మారింది. అప్సర పెళ్లి చేసుకున్న వ్యక్తి తల్లి పేరుతో ఓ ఆడియో నెట్టింట తిరుగుతోంది. తన కుమారుడిని అప్సర మానసికంగా వేధించడం వల్లే కార్తీక్ రాజా ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తల్లి ధనలక్ష్మి చెబుతోంది. పెళ్లైన కొద్ది రోజులకే లగ్జరీగా బతకాలని, టూర్లకు తీసుకెళ్లాలంటూ అప్సర, ఆమె తల్లి అరుణ వేధింపులకు గురి చేశారని వివరించారు. ఈ క్రమంలోనే తల్లీకూతుర్లు ఇద్దరూ తన కొడుకుతో గొడవ పడేవారని చెప్పారు. గొడవలు మరింత ఎక్కువయ్యాక పోలీస్ స్టేషన్ లో తన కుమారుడిపై కేసు కూడా పెట్టారని చెప్పారు. అది తట్టుకోలేకే కార్తీక్ మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకున్నాడని వివరించారు. తన కుమారుడి చావుకు అప్సర, ఆమె తల్లి అరుణనే కారణం అని చెప్పుకొచ్చారు. తన కుమారుడి ఆత్మహత్య తర్వాత వారిద్దరూ కనిపించకుండా పోయారని... అప్సర హత్యకు గురైందని మీడియాలో వార్తలు చూసి తెలుసుకున్నట్లు ధనలక్ష్మి తెలిపారు. వారిద్దరూ హైదరాబాద్ లో ఉంటున్న వార్త కూడా తమకు తెలియదు.. అప్సరకు సినిమాల్లో నటించాలని కోరిక ఉండేదని.. అందుకోసమే వాళ్లు హైదరాబాద్ కు వెళ్లి ఉండొచ్చని భావిస్తున్నట్లు కార్తీక్ రాజా తల్లి ధనలక్ష్మి తెలిపారు. అప్సర తల్లి కూడా ఈ వార్తలపై స్పందించారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న తన కూతురు చనిపోయిందని.. ఆ బాధలో నుంచి ఇప్పటికీ తమ కుటుంబం బయటకు రాలేకపోతుందని చెప్పారు.

# మెషిన్ లెర్నింగ్ పై అధ్యాపక వికాస కార్యక్రమం

పటాన్‌చెరు: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 26-28 తేదీలలో 'మెషిన్ లెర్నింగ్ - ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ' అనే అంశంపై మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్‌పీపీ) నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ప్రొఫెసర్ టి.మాధవి, ప్రొఫెసర్ కె.మంజునాథాచారి సోమవారం సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్లను ఇంజనీరింగ్, టెక్నాలజీకి ఎలా అన్వయించవచ్చో అర్థం చేసుకోవడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో పాల్గొనే వారిని సన్నద్ధం చేయడానికి దీనిని రూపొందించినట్టు వారు తెలిపారు. ఇందులో పాల్గొనేవారు ఆచరణాత్మక అవగాహనతో శిక్షణ పొందడమే గాక పరిశోధన సహకారం కోసం ఇతర గ్రూపుల సహకారం కోరవచ్చని చెప్పారు. మెషిన్ లెర్నింగ్ ప్రాథమిక లక్ష్యం కంప్యూటర్ సిస్టమ్లను రూపొందించడం, డేటాలోని సంక్లిష్ట నమూనాలు, సంబంధాలను విశ్లేషించి అర్థం చేసుకోవడం, ఖచ్చితమైన అంచనాలను రూపొందించడానికి, చర్యలు తీసుకోవడానికి వీలు కల్పించడమన్నారు. ఈ పద్ధతులను వినియోగించి కొత్త సమస్యలను సులువుగా పరిష్కరించగలిగే ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందచ్చని నిర్వాహకులు తెలియజేశారు.ఈ ఎఫ్‌పీపీని విద్యావేత్తలు, పరిశోధన స్కాలర్లు, బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ చదివే వారికోసం ఉద్దేశించామని, ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను ఈ లింక్ https://forms.gle/aimM5hby3LSUfxD8 link ద్వారా ఈనెల 26వ తేదీలోపు నమోదు



చేసుకోవచ్చున్నారు. ఇతర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎ రామకృష్ణ 81060 21619ని సంప్రదించాలని, లేదా rpuvvula@gitam.edu కు ఈ-మెయిల్ చేయాలని వారు సూచించారు.

# 2k రన్ ప్రారంభించి, పరుగు పందెంలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా

పరకాల (వాయిస్టుడే ) తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పరకాల పోలీస్ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ 2కె రన్ ని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి జెండా ఊపి, బెలూన్ లను గాలిలో వదిలి ప్రారంభించారు. యువత, నాయకులు, అధికారులతో కలిసి 2కె రన్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పోలీసుల పాత్ర చాలా గొప్పదని దేశంలో ఎక్కడ లేని విధంగా పోలీసులకు సౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. యువత పోలీసులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి పరకాల పోలీస్ శాఖ వారికి,పాల్గొన్న యువతకు, నాయకులకు, అధికారులకు, ఎమ్మెల్యే గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా 2కె రన్ లో ప్రథమ స్థానంలో ఉన్న పలువురికి బహుమతిగా ప్రైజ్ మనీ.ఈ కార్యక్రమంలో పరకాల ఎసిపి శివరామయ్య గారితో పాటు, ఉన్నత అధికారులు, పోలీసు అధికారులు, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

